## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



16వ పేజీలో...

- సరిపడా మందుల నిల్వలు ఉంచాలి
- రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 26, జూలై 2025 | 16 పేజీలు


# వరంగల్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

హన్మకొండ. బ్యూరో. ప్రభాత వార్త జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రేవంత్ సర్కార్ కీలక ముందడు గు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. ఈ నిధులతో.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన రన్ వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నావిగేషనల్ ఇన్స్రుమెంట్ ఇన్స్టలేషన్ వంటి నిర్మాణాలు చేపట్టనున్నారు. వరంగల్లోని మామునూరు విమానాశ్రయం గతంలో కొన్నేళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.





● ఊహాచిత్రం ●

కొన్నేళ్ల క్రితం మూసివేత.. | పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి | భూసేకరణకు 233 మంది రైతుల భూములు గుర్తింపు | విమానాశ్రయంతో రియల్ ఎస్టేట్ అభివృద్ధి

## చిన్నగూడూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



2వ పేజీలో...

**చిన్నగూడూరు, జూలై 25, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం చిన్నగూడూరు మండలాన్ని సందర్శించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాన్నిసందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం సూచనల మేరకు చిన్నపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని, మెనూ పాటించాలన్నారు.

## దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





2వ పేజీలో...

దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని, అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్-2025ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు దివ్యాంగుల, వయో వృద్ధులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## పథకాల అమలుకు ప్రతి ఏపిఎం కృషి చేయాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.. కలెక్టర్‌ను కలిసిన బదిలీపై వచ్చిన నూతన ఏపిఎంలు



2వ పేజీలో...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన ముగ్గురు ఏపిఎంలు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఐడిఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాకు నూతనంగా వచ్చిన ఏపిఎంలను కౌన్సిలింగ్ నిర్వహించి వివిధ మండలాలకు కేటాయించారు.

# వరంగల్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు రూ.205 కోట్ల నిధులు విడుదల

కొన్నేళ్ల క్రితం మూసివేత..

పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి

భూసేకరణకు **233** మంది రైతుల భూములు గుర్తింపు

**30** నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం

విమానాశ్రయంతో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధి

**హన్మకొండ. బ్యూరో.ప్రభాత వార్త :** జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రేవంత్ సర్కార్ కీలక ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన రన్ వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నావిగేషనల్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ వంటి నిర్మాణాలు చేపట్టనున్నారు. వరంగల్లోని మామునూరు విమానాశ్రయం గతంలో కొన్నేళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ భూసేకరణ ప్రక్రియలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ప్రాజెక్టు వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. జీఎంఆర్ సంస్థ విధించిన 150 కిలోమీటర్ల దూర నిబంధన సడలించడంతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగాయి. ఈ విమానాశ్రయం A320 రకం విమానాల కోసం ఇన్స్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్ (ఐఎస్ఆర్) సామర్థ్యాలతో అభివృద్ధి చేస్తున్నట్టు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నిధులతో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ అభివృద్ధి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారిస్తున్నారు. అదనంగా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడనుంది. హైదరాబాద్లో కనెక్టివిటీ కోసం నాలుగు లేన్ల రోడ్డు ప్రతిపాదనలు కూడా ఉన్న సంగతి తెలిసిందే. వరంగల్ విమానాశ్రయం రాకతో.. జిల్లా పెట్టుబడులను ఆకర్షిస్తుందని, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఎక్కువగా ఉంది. అలాగే కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని పలువురు భావిస్తున్నారు. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతాయి. జిల్లాను పరిశ్రమలు, వ్యాపారాలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారే అవకాశం ఎక్కువగా ఉంది.




## మామునూరు ఎయిర్ పోర్టుకి నిధులిచ్చినందుకు సీఎం రేవంతన్నకు థ్యాంక్స్

ఇది వరంగల్ ప్రాంత దిశను మార్చేసే ప్రాజెక్టు

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పష్టీకరణ



వరంగల్ ప్రాంత దిశదశను మార్చేసే మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా... అందుకు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూమిలిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించా రు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టు పక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

## దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయి..

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని, అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్–2025ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాన్ గులల్లోని సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాన్గుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాన్గులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు. అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. దివ్యాన్గుల సంక్షేమం సంక్షేమ శాఖ బాధ్యతని, సంక్షేమం, సౌకర్యాలు కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. దివ్యాన్గులకు పాఠశాలల్లో విద్యాబ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాన్గులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధి లో దివ్యాన్గులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబులిటీ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో, ఐజినిష్డ్సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరంజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాన్గులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300ఐఈఆర్పిఎస్, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ డా. బి.వి.రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుకు ప్రతి ఏపిఎం కృషి చేయాలి..

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

–కలెక్టర్ను కలిసిన బదిలీపై వచ్చిన నూతన ఏపిఎంలు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన ముగ్గురు ఏపిఎంలు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఐడిఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాకు నూతనంగా వచ్చిన ఏపిఎంలను కౌన్సిలింగ్ నిర్వహించి వివిధ మండలాలకు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల అమలుకు ప్రతి ఏపీయం కృషి చేయాలన్నారు. శాఖా పరంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకులంగా సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలన్నారు. రేగొండ ఏపిఎంగా ప్రేమ్ రాజ్, భూపాలపల్లి ఏపిఎంగా పద్మ, మహదేవపూర్ ఏపిఎంగా రాజన్నలకు మండలాలను కేటాయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలి..

కలెక్టర్ డాక్టర్ సత్య శారపీఎం శ్రీ మామూనూర్ జవహర్ నవోదయ విద్యాలయంలో సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్

**వరంగల్ బ్యూరో ,25 జూలై ప్రభాతవార్త :**

విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం మామ్ నూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ( సంకల్ప్) ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలనుపీఎం శ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**చిన్నగూడూరు, జూలై 25, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం చిన్నగూడూరు మండలాన్ని సందర్శించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాన్నిసందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం సూచనల మేరకు చిన్నపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని, మెనూ పాటించాలన్నారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో పద్యాలు, విద్య బోధనలు అందించాలన్నారు. ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్టీఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటూ శానిటేషన్ నిర్వహించాలని, స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్నారు. ప్రభుత్వం పిల్లలకు కల్పిస్తున్న ఎడ్యుకేషనల్, హెల్త్, న్యూట్రిషన్, శానిటేసన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలకు మానసిక ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థుల హాజరుశాతం పెరిగేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి యాకయ్య, జిల్లా అధికారులు ఉన్నారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

**- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**



*జనగామ రూరల్, జూలై 25 (ప్రభాతవార్త):* పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికే దక్కుతుందని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ చేసి అనంతరం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండబోయిన ధర్మేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని వడ్లకొండ గ్రామానికి మంజూరైన కొత్త తెల్లరేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో ప్రతీగ్రామం నుండి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మన నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పేద ప్రజలకు అండగా నిలబడి ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా ఎన్నికలు ఏవైనా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అందరూ ఒకేదాటి మీద ఉండి మన ప్రజా ప్రభుత్వంకి గొప్పపేరు వచ్చేవిధంగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, మహిళా జిల్లా కార్యదర్శి గుండె పద్మ, మండలప్రధాన కార్యదర్శి గాజె అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండె సుదర్శన్, బనుక ప్రభాకర్, రాకేష్ రెడ్డి, గువ్వ సంజీవ, బాల్గా సిద్దిమల్లు, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, గ్రామ ఎస్సీ సెల్ సుమన్‌రాజ్, బీసీసెల్ నామాల ఎల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయిలయ్య, రంగారెడ్డి, రెడ్డబోయిన శ్రీను, నామాలరాణి, బనుక రవళి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాజు, శ్రీను, అరవింద్, రవి, కార్యకర్తలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## చోరికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

*పర్వతగిరి, జూలై 25, ప్రభాతవార్త*




చోరికి పాల్పడిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పర్వతగిరి ఎస్ఐ బి.ప్రవీణ్, సీఐ బి.రాజగోపాల్‌లు తెలిపారు. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామ శివారులో డ్రాగన్ ఫ్రూట్స్ అమ్ముతున్న మహిళ మెడలో నుంచి సాయంత్రం అందాజ నాలుగు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు టూవిలర్ మీద వచ్చి పుస్తెలతాడు అపహరించారు. నింధితుడు ఆయన మౌర్య నరేష్, ఔసలితండ నెల్లికుదురు మంటం సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించగా జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ చేశానని నేరాన్ని ఒప్పుకున్నాడు అతని వద్ద నుంచి 34 గ్రాముల పుస్తెలతాడు దొంగతనానికి వాడిన బైకు, ఒక సెల్‌ఫోన్ రికవరీ చేయడం జరిగింది. రెండవ నిధితుడు అయిన మౌర్య హేమత్ ఒక్కటే గ్రామం కేసముద్రం, పోలీస్ స్టేషన్‌లో మరొక చైన్ స్నాచింగ్ కేసులు నింధితుడిగా ఉండి ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నాడు. మౌర్య నరేష్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## పేదవారి కలలను నిజంచేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్

*బచ్చన్నపేట, జూలై 25 (ప్రభాతవార్త):*



పేదవారు ఇల్లు కట్టుకోవాలని కలలు కంటున్న కలలను నిజంచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అని కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మసూద్ అన్నారు. ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఆలింపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలింపురం మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో ఒక్కఇల్లు ఇయ్యలేదని అన్నారు. రాబోయే రోజులలో ఊళ్ళల్లో పెంకుటిన్లు, రేకుల ఇండ్లు లేకుండా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి జ్యోతిభాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, సిద్దులగుట్ట డైరెక్టర్ మంతపురి రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెదపాటి కర్ణాకర్ రెడ్డి, పారుపల్లి పరమేశ్వర్, గంధమల శ్రీనివాస్, ఎలికట్ట పుష్ప, జ్యోతి రమ, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభంపైనుంచి పడి కట్టర్ మృతి

*నర్మెట, జూలై 25 (ప్రభాతవార్త):*

విద్యుత్ స్తంభంపైనుంచి పడి ప్రమాదవశాత్తు కట్టర్ మృతిచెందిన సంఘటన నర్మెట మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం కలగడంతో బానోతు రాజు అనే కట్టర్ విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో వెంటనే రాజును చికిత్సనిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య నీల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్.వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అరెస్టు

*ప్రభాత వార్త వాజేడు*




మండల పరిధిలోని టేకులగూడెం వద్ద గంజాయి సేవిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన శుక్రవారం చోటు చేసుకుంది. పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు కొంత మంది యువకులు టేకులగూడెం వైకుంఠ ధామం పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారు అని తెలిసి సిబ్బంది అక్కడికి వెళ్లగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనపడగా వారి దగ్గర చెక్ చేయగా 256గ్రామ్స్ గంజాయి దాని విలువ 12800 స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారంజవ్వ గణేష్ తండ్రి పేరు మల్లయ్య టేకులగూడెం వాజేడు మండలం గుడిపాటి గణేష్ తండ్రి పేరు జబ్బార్ ..చిన్నబోయినపల్లి..ఏటూరునాగారం మండలం వీరు చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దెడు ఏరియా నుండి వారు కొంత సేవించడానికి కొంత ఎక్కువ ధర కి అమ్మడం కోసం తీసుకొచ్చారని చెప్పడం జరిగింది పైన తెలిపినటువంటి ఇద్దరు నేరస్థుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఇద్దరు నేరస్థులలో గుడిపాటి గణేష్ చిన్నబోయినపల్లి అతను పారిపోగా జవ్వ గణేష్ టేకులగూడెం అనే నేరస్తున్ని అరెస్ట్ చేసి ఈ రోజు జ్యూడిషల్ రిమాండ్ కోసం ములుగు కోర్ట్ కి పంపినట్లు ఎస్సై తెలిపారు.ఈ సంఘటనలో పోలీస్ సిబ్బంది అన్వేష్, నరేష్, నారాయణ మూర్తి, మరేశ్వర్ రావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*తరిగొప్పుల, జూలై 25 (ప్రభాతవార్త):*



తరిగొప్పుల మండలంలోని నర్సాపూర్ గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె మహాలక్ష్మీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కనీసం వైద్యం చేసుకోలేని పరిస్థితిలో గురువారం మృతి చెందారు. గ్రామానికి చెందిన గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ మహాలక్ష్మీ మరణవార్త తెలుసుకొని బాధితకుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ ఎల్లవేళలా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. గుంటి కుటుంబ సభ్యులు, పల్లె సంజయ్, యాదగిరి, అయోధ్య, జగన్, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మహిళ మృతి

*పర్వతగిరి, జూలై 25, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలో ఓ గుర్తుతెలియని బిక్షాటన చేసే మహిళా మృతిచెందినట్లు పర్వతగిరి ఎస్ఐ తెలిపారు. అన్నారం కెనరా బ్యాంకు పక్కన గల సెలూన్ షాప్ నందు ఒక గుర్తు తెలియని ఆడ శవం అందాజ 55 నుండి 65 సంవత్సరాలు ఉన్నటువంటి వ్యక్తి ఒంటిపై నైటి ధరించి ఒక బెడ్‌షీట్ కూడా ఉండి చామనచాయ రంగు ఎత్తు 4.3 అడుగులు ఉండి అట్టి ఆడ వ్యక్తి బిక్షాటన చేసి తిండి, నీరు లేక ఏదైనా కలుషిత ఆహారం తిని లేదా అనారోగ్యంతో చనిపోయినట్లు కనపడుచున్నదనే దరఖాస్తుపై పర్వతగిరి పిఎస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మృతురాలికి సంబంధించి ఎవరైనా వివరాలు తెలిస్తే పర్వతగిరి పోలీస్టేషన్ ఫోన్ నెంబర్ 8712685028 కు తెలియజేయాలని తెలిపారు.

### Name Change

I, Padi Dekshitha, D/o Padi Ramesh of H.No.2-88, Kataram Village of Kataram Mandal of Jayashankar Bhupalpally District of Telangana-505 503 have changed My Name to PADI CHAITRASHRE for all future purpose.




# పుట్ట మధు స్వార్ధం కోసమే సాయాలు..!

**-ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటు..**

**-దుద్దిళ్ల కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం**

**-కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ధ్వజం**

*కాటారం, జూలై 25, ప్రభాతవార్త*

పుట్ట మధు కేవలం స్వార్ధం కోసమే సాయాలు చేస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. గురువారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఇట్టి కార్యమాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ నాయకుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి పుట్ట మధు కాటారం మండలంలోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేసి మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీను బాబుల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం



సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మంథని ప్రజలు నిన్ను నమ్మి నీ మోసపూరిత హామీలతో గెలిచి మీ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి సహాయం చేయకుండా, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం శ్రీధర్‌బాబు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉండి మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మీద అసంస్కారంగా మాట్లాడటం సరికాదన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకి వారి తాతల కాలం నుండే కొన్ని వందల ఎకరాలు పేద, దళిత కుటుంబాలకు దానం చేశారని, వారు కుడి చేతితో సహాయం చేస్తే ఎడమ చేతికి తెలియదని, మీరు ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గతంలో మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండి ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సుని గాలికి వదిలేసి వేల ఆస్తులను అక్రమంగా సంపాదించుకొని నేడు చిలుక పలుకులు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాట మాటికి స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు గురించి సంస్కారహీనంగా ఆరోపణను చేయడం, నీ రాజకీయ ప్రస్థానంలో శ్రీపాదరావు వెంట ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకొని, వారి అకాలమరణం తర్వాత నీ స్వార్ధ రాజకీయాల కోసం ఆ మహా నాయకుని గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. పేద బిడ్డనని, అటుకులు తింటూ బ్రతుకుతున్న అని చెప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి కోట్లతో కోటలు కట్టుకున్నావన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేస్తున్నాను అని చెప్పి మా మండలానికి చెందిన మా దళిత నాయకులతో సహాయం చేపిస్తున్నావన్నారు. ఇది కేవలం మీ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే ఈ చిల్లర రాజకీయాలు అని అన్నారు. మరొక్కసారి మంత్రి శ్రీధర్‌బాబు గురించే కానీ శ్రీను బాబు గురించే కానీ, అజాత శత్రువు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు మీదే కానీ అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, రఘురాం, గద్దె సమ్మిరెడ్డి, గడవేని దేవేందర్ యాదవ్, కడారి విక్రమ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, జూకంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతాపగిరి గుట్టను పరిశీలించిన అటవీ అధికారులు

**-గుట్టపై సదుపాయాలకు పనుల ప్రపోజల్ చేసిన అధికారులు**

*కాటారం, జూలై 25, ప్రభాతవార్త*



కాటారం అటవీ రేంజ్ పరిధిలోని ప్రతాపగిరి గుట్టను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, ఎఫ్‌డిఓ ఎం.సందీప్‌లు అటవీ శాఖ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా అటవీ భాగంలో అడవి రోడ్డు, కల్వర్టులు, నీటి సదుపాయాల కొరకు ట్యాంకులు, సోలార్ విద్యుత్తు పరికరాలు ఇతరత్రా పనుల ప్రపోజల్ కొరకు తిరిగి చూడడంతో పాటు అమూల్యమైన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కాటారం అటవీ రేంజ్ అధికారిణీ జాడి స్వాతి, డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, శ్రీనివాస్, సెక్షన్ అధఙకారి పోడేటి చంద్రశేఖర్, బీట్ అధికారులు మొయినోద్దీన్, రాజేందర్, అశోక్, సంజీవ్, బేస్ క్యాంప్ సిబ్బంది అంకూష్, డ్రైవర్లు గౌస్, రహీం, మహమూద్‌లు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి**

**-గంగారం గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన**

*కాటారం, జూలై 25, ప్రభాతవార్త*

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిశీలించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరాతో పాటు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే బ్లీచింగ్, ఫాగింగ్ తదితర పనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడైనా పేరుకపోయినా చెత్తచెదారం ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో గంగారం పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య**

**-వాగు ప్రవాహం ఉన్నప్పుడు దాటే ప్రయత్నం చేయరాదు..**

**-చంద్రుపల్లి వాగుని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి**

*కాళేశ్వరం, జూలై 25, ప్రభాతవార్త*



కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి వాగు ఉప్పొంగి ఇటీవల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం విధితమే. ఈ సందర్భంగా శుక్రవారం చంద్రుపల్లి వాగుని జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య సందర్శించి పరిశీలించారు. వాగు ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు వాహనదారులు దాటే ప్రయాణం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్, కారోబార్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందులు స్ప్రే చేయరాదు..

**-మండల వ్యవసాయ అధికారణీ పూర్ణిమ**

*కాళేశ్వరం, జూలై 25, ప్రభాతవార్త*

సోమవారం వరకు వాతావరణ శాఖ సూచించిన భారీ వర్ష నమోదు ఉండడం మూలంగా మండలంలోని రైతులు పత్తి, వరి పంటలలో పై పాటు ఎరువులైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అదేవిధంగా పురుగు మందులు స్ప్రే చేయవద్దని కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాభావం ఉన్నప్పుడు స్ప్రే చేయడం వలన ఆ ఎరువుల న్యూట్రీయట్స్ రన్ ఆఫ్ అయి పంటకు అందకుండా వృధా కావడం జరుగుతుందని రైతులకు సూచించారు. వర్షాపాతం తగ్గిన తరువాత స్ప్రే చేయడం వలన దాని పనితనము, వృధా ఖర్చు తగ్గించ వచ్చని సూచించారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి

*మహాదేవపూర్, జూలై 25, ప్రభాతవార్త*



ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్ ప్రిన్సిపాల్ నరసయ్య కళాశాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందుకి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు.కాళేశ్వరం నుండి వచ్చే విద్యార్థులు బొమ్మాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద బస్సు ఆపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్వాయిపేట, పంకేన, అంబట్‌పల్లి, సూరారం విద్యార్థుల కోసం నేటి నుండి డిపో మేనేజర్ విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు గాను డిపోమేనేజర్ ఇందుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

*భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త*

ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో, విత్తనాలు అమ్మే షాప్ యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భూపాలపల్లి పోలీసులు హెచ్చరించారు. నకిలీ విత్తనాలు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. రైతుల జీవితాలతో ఆడుకునే నకిలీ విత్తన విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు అని అవసరమైతే అలాంటి వారి పై పి.డి యాక్ట్ వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడతాయి,“ అని భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ పోలీసు తెలిపారు.రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో సరైన సర్టిఫికేషన్ ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే

శాయంపేట,జులై 25,(ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి అన్నారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశానికి డిఇఓ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై వారు చదివే సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించి,ప్రతి విద్యార్థికి ఒత్తిడి లేకుండా అధిక మార్కులు సాధించే దిశగా విధులు నిర్వహించాలని ఆకాంక్షి ంచారు.ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా సమగ్ర శిక్ష గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్



బి.మన్మోహన్,మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్ పి లు అంజని, నారాయణ, అశోక్, మనోజ్, సురేందర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శ్రావణ లక్ష్మికి ప్రత్యేక పూజలు

హసన్ పర్తి, జులై 25, ప్రభాతవార్త



.పరమ పవిత్రమైన శ్రావణ మాసం ప్రారంభం రోజున జిల్లా ఆర్యవైశ్య మహిళా ఉపాధ్యక్షురాలు చికిలం. సులోచన నివాసంలో శ్రావణ లక్ష్మి (శ్రీ మహాలక్ష్మి )విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్ర పారాయణం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చికిలం సులోచన మాట్లాడుతూ ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాలను తలపించే విధంగా గృహాల్లో పూజలు, వ్రతాలు నిర్వహిస్తారని, సకల దేవతలకు ప్రీతికరమైన ఈ మాసంలో మంగళ గౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతాల వల్ల చక్కని ఫలితాలుంటాయని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలందరికి పసుపు బొట్టు, పండ్లు, గాజులు, జాకెట్ ముక్కలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో చికిలం. భార్గవి, సోమా. సంతోషి, రెబెల్లి వనమాల, రేబెల్లి స్వాతి, చల్ల లత, గుండమీది విజయ, సంద్రు నిరోషా, గందె సరస్వతి, సుద్దాల రజిని, చిదర పద్మ, కడిపికొండ అరుణ, అప్పని సంధ్య, తోట స్వప్న, వీసం పద్మజ, పోలు వరలక్ష్మి, చిదర సాయితి తదితర మహిళలు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్

జులై 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన కండక్టర్

జులై 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



పరకాల డిపోకు చెందిన కండక్టర్ శోభ, స్టాఫ్ నెంబర్ 653387, గురువారం పరకాల ములుగు డ్యూటీ, బస్ నెంబర్ టిఎస్ 24 జెడ్ 1158 తో డ్యూటీ చేయుచుండగా, గురువారం ఉదయం 8 గంటల 15 నిమిషాలకు ములుగు నుంచి బయలుదేరి పరకాల వచ్చుచుండగా ములుగు నుండి భూపాలపల్లి వెళ్ళుటకు మహేందర్ రెడ్డి అనే ప్రయాణికుడు ఘన్ పూర్ క్రాస్ రోడ్ కి టికెట్ తీసుకుని బస్సులో కూర్చున్నాడు. మార్గమధ్యంలో సుమారు తొమ్మిది గంటల సమయంలో బుద్ధారం సమీపంలోకి రాగానే అతనికి చాతిలో నొప్పి, తల తిమ్మిరి తిరగటం జరిగింది. అతను పడే బాధను గమనించిన కండక్టర్ శోభ ఏమైంది సార్ అని అడగగానే చాతిలో నొప్పి వస్తుంది చాలా ఇబ్బందిగా ఉందమ్మా అని అనడంతోనే వెంటనే కండక్టర్ శోభ 108 కి కాల్ చేసింది. ఒక్క నిమిషం సమయం కూడా వృధా చేయకుండా డ్రైవర్ మహేందర్ తో బస్సును తొందరగా పోనీయన్ని చెప్పి అతన్ని ఘన్పూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళింది. అంతేకాక అదే బస్సులో ప్రయాణిస్తున్న రేగొండ పి హెచ్ సి లో స్టాఫ్ నర్స్ తో కండక్టర్ శోభ ఇద్దరూ ఆ ప్రయాణికుడికి సిపిఆర్ చేస్తూ గన్ పూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం తో ఆ ప్రయాణికుడికి ప్రాణాపాయం తప్పింది. అతనిని ఘన్పూర్ డాక్టర్లు ఘన్పూర్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి అంబులెన్స్ లో ములుగు గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించడం తో అతనికి ప్రాణాపాయం తప్పడంతో బస్సులోని ప్రయాణికులందరూ కండక్టర్ శోభను, డ్రైవర్ మహేందర్ ను అభినందించారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ.

శాయంపేట, జులై 25,(ప్రభాతవార్త)



శాయంపేట మండలం గంగిరెణిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు మాన్య నాయక్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల మాజీ వైస్ ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సాయం అందించి భరోసానిచ్చారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శానం మంజుల పరమేష్, జాలిగాపు అశోక్, గండి రాజయ్య,పోతు రమేష్, శానం కుమారస్వామి, దాసరి రాజు, శ్రీపతి అశోక్, శానం నరేష్,గుగులోతు రమేష్,మల్రాజ్ జితేందర్, మహమ్మద్ మగ్దూన్ పాషా, శోభన్,రాజు,ఇర్యానాయక్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న కొత్త ఫోన్ ని అప్పగించిన హనుమకొండ పోలీసులు

జులై 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




జులై వాడకు చెందిన జగదీష్ అనే టీచర్ సుమారు నెల రోజుల క్రితం 30 వేల విలువగల కొత్త ఫోన్ ని కొన్నాడు. తర్వాత రెండు రోజులకి ఊరికి వెళ్లే క్రమంలో హనుమకొండ బస్టాండ్ లో ఫోన్ ని పోగొట్టుకున్నాడు. వెంటనే అతను సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా శుక్రవారం క్రైమ్ కానిస్టేబుల్, ఆఫీసర్ అశోక్ దానిని గుర్తించి హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ద్వారా తిరిగి అతనికి అప్పగించడం జరిగింది.

## దొంగిలించిన వాహనాలతో హనుమకొండ లో తిరిగితే పట్టుబడటం ఖాయం

జులై 25, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 2025 మార్చి నెలలో దొంగిలించబడిన ఏపీ 40 డి 0158 పల్సర్ ఎన్ఎస్ 160 ద్విచక్రవాహనాన్ని పట్టుకొని శుక్రవారం సంబంధిత బాధితులకు హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి అప్పగించారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారి చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన గత మార్చి నెలలో కుంజావారిగూడెం గ్రామం, వరరామచంద్రాపురం మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పొడియం రాంబాబు 2023 జూలై నెలలో 2,20,000 రూపాయలకు కొనుగోలుచేసిన పల్సర్ ఎన్ ఎస్ 160 వాహనాన్ని దొంగిలించి , అట్టి వాహనాన్ని మంచిర్యాల్ కి చెందిన అట్కూరి వేణు అనునతడు ఓఎల్ఎక్స్ లో అమ్మకానికి పెట్టగా జూన్ 2025 లో మంచిర్యాల్ కి చెందిన ప్రదీప్ అనునతడు 30,000 రూపాయలకు కొనుగోలుచేసినాడు. ఈ వాహనానికి నంబర్ ప్లేట్స్ తీసివేసి తిరుగుచుండగా నిన్న హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు వాహన తనిఖీ చేయుచుండగా ఈ వాహనం నడుపుతున్న వ్యక్తి పోలీస్ లను చూసి వెనుకకు మరలి పారిపోతుండగా అలెర్ట్ అయి పోలీసులు అతన్ని పట్టుకున్నారు.

## ఏ.ఐ.ఎస్.బి రాష్ట్రవ్యాప్త సభ్యత్వ నమోదుకార్యక్రమానికి విద్యార్థులలో అపూర్వ స్పందించిన

జులై 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ హనకొండ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.

## జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన సౌమ్య

రాయపర్తి ప్రభాతవార్త జులై 25

రాయపర్తి: మండల కేంద్రానికి చెందిన వర్ధన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ లక్ష్మీనారాయణ మనమరాలు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో గంపలపాటి సౌమ్య గోల్డ్ మెడల్ సాధించింది. అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి ఆగస్టు రెండో తారీఖున హైదరాబాద్ రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం గంపలపాటి సౌమ్య కు అందజేస్తారు పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేశారు.

# జిపిఓ,లైసెన్సుడ్ సర్వేయర్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జూలై 27న నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షల నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 26 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు అదే రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్టుతెలిపారు.80 మంది అభ్యర్థులు ఈ పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, ఏవో ములుగు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ శివకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల్లో సస్యరక్షణ చర్యలకు సూచన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

జూలై మాసంలో కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సస్యరక్షణకి పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి డి.సంజీవరావు రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం జిల్లాలో ఆయిల్ ఫామ్, మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అరటి, బొప్పాయి, పసుపు,కూరగాయల్లో కాకర, సొరకాయ ,బోడ కాకర, బెండ, వంకాయ, టమాట, గోరు చిక్కుడు మొదలైన పంటలు సాగులో ఉన్నాయి.

**ఈ క్రమంలో వాటి సస్యరక్షణకి తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1. బొప్పాయి, అరటి,మామిడి, జామ, నిమ్మ తోటలో నీళ్లు నిలిచినచోట చిన్న చిన్న పిల్ల కాలువలు తీసి మురుగునీరును బయటికి పంపాలి.ఒకవేళ అధిక వర్షాల వల్ల చెట్టు ప్రక్కలకు వంగితే చెట్టు మొదట్లో మట్టిని ఎగద్రోసి, చెట్టుకు సహాయకారిగా కర్రలు పెట్టి చెట్లను నిలబెట్టాలి.

2. పసుపు,కూరగాయల తోటల్లో కూడా నిలిచిన నీరును బయటికి పంపాలి. పసుపు పంటల్లో ఎకరానికి 2 క్వింటాళ్ల వేపపిండి,50 కిలోల యూరియాను జూలై రెండవ పక్షంలో వేసుకోవాలి. ఆకుపచ్చ తెగుళ్లు,వేరు కుళ్ళు తెగుళ్ళు, నివారణకై 3 గ్రాముల బ్లైటాక్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

4.వంగ, టమాటా, చిక్కుడు, జాతి కూరగాయలను, తీగజాతి కూరగాయలు విత్తుటకు నాటుటకు అనువైన సమయం.

5.మామిడి తోటలో కొమ్మలను కత్తిరించిన తరువాత బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకై,10 లీటర్ల నీటికి 6 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్, 30 గ్రాముల కాపరు ఆక్సిక్లోరైడ్ (బ్లైటాక్స్) చొప్పున 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.జామలో పిండి పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటర్ నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ ను,కాయ తొలుచు పురుగు నివారణకై అర మిల్లీ లీటరు స్పైనోసాడ్ 45!! కలిపి పిచికారి చేయాలి. కొత్తమామిడి తోటల్లో తామర పురుగు నివారణకు లీటర్ నీటికి 1.5 మిల్లీలీటర్ల ప్రిప్రోనిల్ కలిపి పిచికారి చేయాలి.

6.జామ,మామిడిలో కొమ్మల కత్తిరింపు తర్వాత తోట వయస్సులో బట్టి సిఫారసు చేసిన ఎరువులను పురుగు, తెగుళ్ల మందులను వాడాలి. అరటి, బొప్పాయి తోటల్లో సిఫారసు మేరకై ఎరువులు వాడాలి.

7. ఆయిల్ ఫామ్ తోటల్లో నిలిచిన వర్షపు నీటిని చిన్న కాలువల ద్వారా బయటికి పంపే ఏర్పాట్లు చేయాలి.3 సంవత్సరముల లోపు వయస్సు గల చెట్ల మొదట్లో మగపూత, ఆడపూతను, ఆబ్లేషన్ పరికరంతో తీసివేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత 3వ సంవత్సరం నుండి 4 సంవత్సరాల వయస్సు గల ఆయిల్ ఫామ్ తోటల్లో పరపరాగా సంపర్కమునకు ఉపయోగపడే వీవిల్స్ పురుగులను వదలాలి. ఆయిల్ ఫామ్ తోటల్లో డ్రిప్ ద్వారానే నీటిలో కరిగే ఎరువులను చెట్టు వయస్సును బట్టి సిఫారసు చేసిన మోతాదులో వాడాలని తెలిపారు.

పూర్తి సలహాలు సూచనలకు సమీప ఉద్యాన అధికారులైన జే.శ్రీకాంత్ ములుగు డివిజన్ 7780132284,ఏటూరునాగారం డివిజన్ ఉద్యాన అధికారి కే.లావణ్య 7702383263 ఈ ఈ చరవాణి నంబర్ల ద్వారా అధికారులను సంప్రదించి సందేహాలు,సలహాలు తీసుకో వచ్చన్నారు. అంతేకాకుండా తన చరవాని నంబర్ 8977714418 కి కూడా ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ అధికారి డి.సంజీవరావు పత్రికా ప్రకటణ ద్వారా తెలిపారు.

# వైద్యులు సమయ పాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని, మందుల నిల్వలకు సరిపడే విధంగా ఉన్నాయా అని వివరాలు అడిగారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్. శ్రవణ్ కుమార్ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా,డెంగ్యూ, ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దానితోపాటు దోమల నియంత్రణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని, పెద్దవారికి టాబ్లెట్స్,చిన్నపిల్లలకు పొడర్ రూపంలో ఉన్న మందులను చికిత్సగా ఇస్తున్నామని తెలిపారు.అనంతరం ఆయుష్ సెంటర్ను సందర్శించి ఎటువంటి సమస్యలతో ఆయుష్ కేంద్రానికి ప్రజలు వస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బులతో ఎక్కువ వస్తున్నారని వారికి చికిత్సలు జేస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన భావించాలని దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, వసంత, ఆశా కార్యకర్తలు సుధారాణి, రేణుక, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడిలో తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా, లేదా ఆరా తీశారు.సామ్ పిల్లలు,మ్యామ్ పిల్లలలో ఎదుగుదల ఎలా ఉందని, ఏమి ఆహారం ఇస్తున్నారని, బాలమృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. వంటగదిని స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యా బోధనకు ఉపయోగించే వస్తువులతో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని, వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు.అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ టి.రవి, సిడిపిఓకే. శిరీష, సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు మల్లికాంబ,ప్రియాంక, అంగన్వాడి పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**మండలంలోని నల్లగుంట గ్రామంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతులు రవింద్రాచారి హాజరై మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఆయన చేసిన మంచి పనులను వివరించాలని, కలసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంతకాలం టీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ గ్రామాల్లో అభివృద్ధి చేయలేకపోయాయని, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, హరితహారం, వీధి లైట్లు, సిమెంట్ రోడ్లు ఇవన్నీ కేంద్ర నిధులతోనే నిర్మితమయ్యాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వాటిని సరిగ్గా అమలు చేయకుండా తాము లాభపడేలా చూసుకున్నారని, ప్రజలు ఇక మాయ మాటలకు లోనుకాకుండా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాకర్ రావు, జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దేవేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీను, రాజు కుమార్, సురేష్, కృష్ణమూర్తి, సంజీవ రెడ్డి, శ్రీనివాసు, గిరిబాబు, శరత్, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాకార సంఘం సేవలపై సంతృప్తి కరంగా రైతులు

**ఎరువులు సరఫరాలో అభినం ద నీయంక కేంద్రాలు,
ఇప్పుడిప్పుడే సంఘం అభివృ ద్ధికి అడుగులు,
అందరి సాకారంతో ఇంకా అభివృద్ధిలోకి రావాలి,
ములుగు డి సీ ఓ మాలోతు సర్దార్ సింగ్ ,**



**మేడారం ప్రభాతవార్త (జూలై 25)** రైతులకు సేవలందించెందుకు ఏర్పాటుచేసిన సాకార సంఘం సంతృప్తికరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల నుంచి ఎలాంటి అసమానతలు రాకుండా సంఘం పెద్దలు చూసుకోవాలని ములుగు డి సి ఓ సర్దార్ సింగ్ అన్నారు. మండల కేంద్రమైన తాడ్వాయిలోని సాకార సంఘం ను శుక్రవారం సందర్సించారు. రికార్డుల నిర్వహను పరశిలించారు. సంఘం పనితనాన్ని తనిఖీచేశారు అన్నిబాగున్నాయని సంతృప్తి చెందారు. జిల్లాలోని అన్నిమండలాల కంటె ఈమండలం లో ఏర్పాటైన సాకార సంఘం అభివృద్ధిపైనే అదికారులకు ఆశలు ఉన్నా యన్నారు. సంఘం వద్దకు ఎరువుల కోసం లవ్వాల రైతులు వచ్చారు. సంఘం పనీతీరును, ఎరువుల సరఫరా ఏవిదంగా ఉందో అని అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటె ఈసారి ఎరువుల సరఫరా బాగుందని మండలం పరిదిలో ఎక్కడి వాల్లకు అక్కడ కేంద్రాలు ఏర్పాటు చేయడం మూలంగా రైతులకు ఇబ్బంది లేకుండా కావలసిన ఎరువులను పటు కెల్లుతున్నారని డి సి ఓ కు రైతులు తెలిపారు. రైతులు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతెకాకుండా తాడ్వాయిలో ఒకటె కేంద్రం ఉండటం మూలంగా మండలం పరిదిలోని నాలుగు క్లష్టర్లకు చెందిన రైతులు ఒక్కసారిగా రావడంతో ఇబ్బంది కరంగా ఉండేదన్నారు. ఇప్పుడు మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలు ఏరియల వారిగా పనిచేయడం ఎరువుల సరఫరా సంతృప్తి కరంగా ఉందని రైతులు అనడం ఎంతో ఆనందాన్నిచ్చి నట్లు డి సి ఓ అన్నారు. సంఘం సేవలు విస్తృతం చేయడంతో రైతులు కూడ సంతృప్తి కరంగా ఉన్నట్లు తెలిపారు. తాడ్వాయి లోని సాకార సంఘం ఇంకా అభివృలోకి రావాలని సూచించారు. అందుకోసం సంఘం ఛైర్మెన్,, సీ ఈ ఓ, సిబ్బంది కొంచెం శ్రమ తీసుకుంటె బాద్యతలు పెరగడం మూలంగా సంఘం అభివృద్ధి లోకి వస్తుందన్నారు. జిల్లాలో పని చేస్తున్న అన్నిమండలాల్లోని సాకార సంఘాల పనితీరు బాగుండాలని తాము కోరు కుంటున్నామని తెలిపారు కాని తాడ్వాయిలోని సాకార సంఘం పెద్దలు మండలకమిటి,, డైరెక్టర్లు చేదోడు, వాదోడుగా నిలిచి సేవలందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు తాడ్వాయి సంఘం పనిచేస్తున్నట్లు తాము మిగతా సంఘాలతో చూస్తె అవి వెనుకబడి ఉన్నాయని సూచించారు. సంఘం ఛైర్మెన్ పులిసంపత్, సి ఈ ఓ స్వాతి, డైరెక్టర్లు సిద్దిరెడ్డి, జగదీష్,, గంగారం మాజి సర్పంచు బడేరాంబాబు, సలవ్వాల రైతులు, మహిళలు సిబ్బంది ప్రవీణ్ కుమార్, ఆదినారాయణ, కంప్యూటర్ ఆఫరేటర్, తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ నూతన సంఘం నియామకం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

ములుగు జిల్లా యువజన అధ్యక్షులుగా గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన పెండెం శ్రీకాంత్ నియమిస్తూ నియామకం పత్రాన్ని, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని, హరిత హోటల్ యందు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో, జరిగిన బీసీ సంక్షేమ సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ విచ్చేసి ములుగు జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులుగా పెండెం శ్రీకాంత్ ని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భముగా శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతికి పాటుపడతానని, బీసీ కులాలను అందరిని ఒక తాటిమీదకు తెచ్చి, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేలా కృషి చేస్తానని, ముఖ్యంగా బీసీ కులాల యువత ఉపాధి కోసం పాటు పడతానని, అహర్నిశలు బీసీ కులాలన్నింటినీ ఐకమత్యంగా ఉంచుతూ ముందుకు సాగుతామని, బీసీ కులాల సమస్యల పరిష్కారంలో నా వంతుగా పత్ర పోషిస్తానని అన్నారు. అలాగే నన్ను నమ్మి నాకు ములుగు జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ ,ములుగు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాడబోయిన రవి, జంపాల ప్రభాకర్, జంపాల చంద్రశేఖర్, పులుగుజ్జు వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**మండలంలోని నల్లగుంట గ్రామంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతులు రవింద్రాచారి హాజరై మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఆయన చేసిన మంచి పనులను వివరించాలని, కలసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంతకాలం టీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ గ్రామాల్లో అభివృద్ధి చేయలేకపోయాయని, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, హరితహారం, వీధి లైట్లు, సిమెంట్ రోడ్లు ఇవన్నీ కేంద్ర నిధులతోనే నిర్మితమయ్యాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వాటిని సరిగ్గా అమలు చేయకుండా తాము లాభపడేలా చూసుకున్నారని, ప్రజలు ఇక మాయ మాటలకు లోనుకాకుండా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాకర్ రావు, జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దేవేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీను, రాజు కుమార్, సురేష్, కృష్ణమూర్తి, సంజీవ రెడ్డి, శ్రీనివాసు, గిరిబాబు, శరత్, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కర్మ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త ఏటూరునాగారం



మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జనగాం సంపత్ తల్లి నర్స క్క ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా శుక్రవారం జరిగిన దశదిన కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల రైస్ మరియు మొత్తం 17000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,కందుకూరి రతన్, సునార్కని శ్రీనివాస్, కొండగొర్ల రాంబాబు, నాగరాజు, కొండాయి రమేష్,జనగాం సమ్మయ్య, గోగు కొమరయ్య,జనగాం రవీందర్, వావిలాల సాంబశివ రావు, బొగ్గం సమ్మయ్య, గోగు బాబు, కుమ్మరి రవి, యాదగిరి స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దు

ములుగు సిఐ దారం సురేష్



**ప్రభాతవార్త,వెంకటాపూర్(రామప్ప):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వెల్తూర్లపల్లి వద్ద మొరంచవాగును ములుగు సిఐ దారం సురేష్ స్థానిక ఎస్సై చల్లా రాజుతో కలిసి వరదల వల్ల తెగిపోయిన స్థలాన్ని సందర్శించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ప్రవహించి రోడ్డు తెగిపోగా రాకపోకలకు అంతరాయం కలిగింది. దింతో అటు వెళుతున్న ప్రయాణికులను, వాహనదారులను అప్రమత్తం చేసి బారిగేడ్లను ఏర్పాటు చేసి దారి మళ్లించారు. అదే విధంగా వెల్తూర్లపల్లి నుండి కొండాపూర్, గుర్రంపేట వైపు వెళ్లే ప్రయాణికులను, వాహనదారులను గణపురం మీదుగా వెళ్లాలని సూచించారు. వర్షాల కారణంగా వరద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల చెరువుల్లో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులను అప్రమత్తం చేసి వెళ్ళకూడదని హెచ్చరించి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.

## "మియాం" పెన్ను కావాలా బాబు...

**500 రూపాయలు మాత్రమే...**



**వెంకటాపురం టౌన్, ప్రభాతవార్త.** వెంకటాపురంలోని ప్రధాన కూడలిలో కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా "మియాం" పెన్ను పేరుతో గంజాయిని అమ్ముతున్నట్లు వినబడుతోంది. గంజాయి ప్యాకెట్ వాటర్ బాటిల్, స్ట్రా కలిపి 500 రూపాయలకు అమ్ముతున్నట్లు సమాచారం. వెంకటాపురం మండలంలో యువతను గంజాయికి బానిసను చేస్తూ లక్షల రూపాయల సంపాదిస్తున్నారని వినపడుతోంది. రోజుకి 200 నుండి 500 వందల మందికి అమ్మకం జరుగుతుంది. దీనిని బట్టి వెంకటాపురం మండలంలో గంజాయి ఎంత విచ్చలవిడిగా అమ్ముతున్నారో తెలుస్తుంది. వెంకటాపురం మండలానికి చెందిన వ్యక్తులు వెంకటాపురానికి దగ్గరగా ఉన్న చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి గంజాయిని రాత్రికి రాత్రే తీసుకువచ్చి ప్రధాని కూడలైనా జగదాంబ సెంటర్, అంబేద్కర్ సెంటర్,వేప చెట్టు సెంటర్లో అమ్మకాలు చేస్తూ లక్షలు గడిస్తున్నారు. దీనితో రోజు రోజుకి గంజాయి మత్తుకు బానిసలు అవుతున్న స్థానికుల సంఖ్య పెరుగుతుంది. ఈ గంజాయి వ్యాపారం భారీగా జరుగుతున్నా.. కొంతమంది అధికారులకు తెలియకుండా, మరి కొంతమంది అధికారులకు మామూలు ఇస్తూ గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంకటాపురంలోకి గంజాయి,మత్తు పదార్థాలు అమ్మకాలు జరగకుండా చూడాలని యువత తల్లిదండ్రులు కోరుతున్నారు. అంతేకాకుండా వెంకటాపురంలో గంజాయి అమ్మే వ్యక్తులు కలప చాటున గంజాయిని ఇతర జిల్లాలకు తరలిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు మరో సంచికలో..

## రాజకీయ పార్టీలతో సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గం రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డిఓ దివాకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, పార్టీల నాయకులకు రఫీ, సుతారి రాములు, చెన్న విశ్వనాథం లతోపాటు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ సంస్థ కేయూ ఇంజనీరింగ్ కాలేజీలకు కంప్యూటర్ల వితరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ సంస్థ "కార్పొరేట్ సామజిక బాధ్యత"లో భాగంగా పూర్వపు ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ కరుణ వాకాటి, ఐ.ఎ.ఎస్., ప్రవాస భారతీయుడు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ పూర్వపు విద్యార్థి రవి పులి సహకారంతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం నిరంతర అన్వేషణతో విడుతల వారిగా కంప్యూటర్‌లు అందినట్టు విశ్వవిద్యాలయ నెట్‌వర్కింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ డి.రమేష్ తెలిపారు. శుక్రవారం ఇన్ఫోసిస్ సంస్థ బాధ్యులు వంశీ ముత్యపు అధ్వర్యంలో సుమంత్ వల్లాల, ఆదిత్య, శశికాంత్, కంప్యూటర్ సైన్సు, వ్యాయమ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్) వివిధ విభాగాలకు కేటాయించిన కంప్యూటర్‌లను పరిశీలించారు. వాటిపని తీరును సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 300కంప్యూటర్‌లను అందించటాని ఇన్ఫోసిస్ అనుమతి ఉందని, ఇప్పటి వరకు 120కంప్యూటర్‌లు అందినట్టు, తుది విడుత 180తో పూర్తీగా అందుతాయని డాక్టర్ రమేష్ తెలిపారు. ప్రతినిధులు వెంట కంప్యూటర్ సైన్సు విభాగాదిపతి డాక్టర్ బి.రమ ఉన్నారు. భవిష్యత్‌లో ఇన్ఫోసిస్ సంస్థతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవటానికి విశ్వవిద్యాలయం సుముఖంగా ఉందని, దీనికి సంబందించిన విధి విధానాలు ప్రారంభం చేస్తునట్టు కుడా ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలను డాక్టర్ రమేష్, డాక్టర్ రమలపై స్టడీ చేయాలన్నారు. ఇంతవరకు ముందుగా ప్రకటించిన 300సిస్టమ్స్ కాకుండా మరియొక 100 సిస్టమ్స్ ఇతర సంస్థలతో అందిస్తామని వంశీ ముత్యపు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అన్యువల్ మోడల్ డిగ్రీ పరీక్షలను త్వరగా నిర్వహించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ రాజేందర్‌ని కలిసి అన్యువల్ మోడల్ డిగ్రీ పరీక్షలను త్వరగా నిర్వహించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రాచకొండ రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన అన్యువల్ మోడల్ పరీక్షలలో కొంతమంది విద్యార్థులు ఒకటి లేదా రెండు సబ్జెక్టులతోటి ఆగి ఉన్నారని, అలానే కొంతమంది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోయారని, యూనివర్సిటీ ఇప్పుడు ఆ పరీక్షలను నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, అలాగే రాబోయే ప్రభుత్వ నోటిఫికేషన్లు వారికి పోటీపడే అవకాశం కలుగుతుందన్నారు. తక్షణం ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్షలు నిర్వహించి వారికి పోటీ పరీక్షలలో అవకాశం కలిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాజు, రవి, అనుష తదితరులు పాల్గొన్నారు.




# మునక మాకు.. మున్నేరు జలాలు మీకా..?

**-మున్నేరు జలాలు పాలేరుకు తరలింపు..**

**-ఖమ్మం జిల్లా మంత్రుల జలదోపిడికి పరాకాష్ట**

**-మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య**

బయ్యారం,జూలై25,ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం, వరంగల్‌జిల్లాల్లో అనేక వాగుల, ఉపనదుల సమాహారం మున్నేరు వాగు అని, మున్నేరు జలాలు ఖమ్మం జిల్లాలోని గార్ల, కామెపల్లి, కారేపల్లి, ఖమ్మం రూరల్, అర్బన్ మండలాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ మండలానికి సాగునీటితో పాటు తాగునీటి అవసరాలు తీరుతాయని సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మున్నేరు ప్రాజెక్టుగా పిలువడుతున్న ఈ ప్రాజెక్టు దశాబ్దాల పాటు సర్వేల పేరుతో కాలయాపనకు గురైందని, 2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 1076జీవో ద్వారా 131.67కోట్లతో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారన్నారు. నాడు వై.యస్ మరణించడంతో ఆ ప్రాజెక్టు మూలన పడిందన్నారు. ఆ ప్రాజెక్టును నీరుగార్చి సీతారామ ప్రాజెక్టును కృష్ణానది ఆయకట్టు స్థిరీకరణ ప్రాజెక్టుగా మార్చి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన రోళ్లపాడు, బయ్యారం, గార్ల చెరువులను డిజైన్ నుండి తొలగించి రెండవ ఫెజ్ పనులపై కృష్ణా ఆయకట్టు స్థిరీకరణ పనులను చేపట్టి పూర్తి చేసే దశకు చేరుకున్నారన్నారు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ యేడాది మే 17న 162.54కోట్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 98ని విడుదల చేసిందని, దీనిలో ఆంతర్యం ఏంటని, మున్నేరు నీటిని పాలేరుకు పంపించడం కోసమే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్లు చల్లి ఈ ప్రాంత భూములకు మున్నేరు నీటిని ఇవ్వకుండా ఏనాడు కనీస పరిశీలనలో లేని పాలేరుకు నీటిని తీసుకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఉన్న ప్రతిపాదనల ప్రకారం మున్నేరు ప్రాజెక్టు



నిర్మాణం చేపడితే సీతారామ ప్రాజెక్టు కింద నష్టపోయిన ఆరు మండలాలకు సాగునీరు అందుతుందని, ప్రాజెక్టు నుండి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ద్వారా ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యారం చెరువుకు నీరిస్తే ఆ చెరువు ద్వారా గార్ల చెరువుతో పాటు 15చిన్నచెరువులు, కుంటలకు నీళ్ల ఇవ్వవచ్చని అన్నారు. తలాపున ఉన్న నీటిని తమ సాగునీటి అవసరాలకు వాడుకోవడం ఆ ప్రాంత ప్రజల హక్కు అని, మున్నేరు జలాలు ముమ్మాటికి పరివాహక, పరిసర ప్రాంతాల ప్రజలవేనని, వారి అవసరాలు తీరిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు వినియోగించు కోవాలని, మున్నేరు జలాలు అక్రమ తరలింపుకు వ్యతిరేకంగా ఐక్య ఆందోళనకు పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మున్నేరు జలరక్షణ కమిటీగా ఏర్పడి ఆందోళనకు సిద్ధమవుతున్నారని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు వీరి న్యాయమైన పోరాటానికి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య కోరారు.

# బడుగు బలిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మాట ఇచ్చాం అమలు చేశాం**

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**

నరసింహుల పేట.... జూలై 25 ప్రభాత వార్త...

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బస్సు సర్వీస్ ప్రారంభించి అనంతరం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ తాసిల్దార్ రమేష్ బాబు అధ్యక్షతన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ గృహం 200 యూనిట్ల ఉచిత కరెంట్ సబ్సిడీపై గ్యాస్ మహిళలకు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులకు నిరంతరం నాణ్యతమైన ఉచిత కరెంట్ రుణమాఫీ రైతులు పండించిన సన్నరకం పంటలకు 500 రూపాయల బోనస్ నిరుద్యోగులకు రాజీవ యువకిరణాలు నేడు రేషన్ కార్డులు ఈ విధంగా ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు కేవలం 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన మాటలతో తప్ప చేసిన పనులు శూన్యమన్నారు చేసిన పనులు శూన్యం అన్నారు గత పది సంవత్సరాలు నుండి ఎంతోమంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న టిఆర్ఎస్ అధికారులు ఏ ఒక్కరికి ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన దాఖలు లేవన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుని నేడు నరసింహుల పేట మండలంలో సుమారు 980 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డు అందించడం జరిగిందన్నారు ఇదే కాకుండా నర్సింలపేట మండలంలో ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి కోసం విద్యా వైద్య తారు రోడ్లు వీధి దీపాలు కోసం ఎన్నో నిధులను ఇచ్చి 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన చేయలేని పనులను 19 నెలలోనే చేసి చూపించడం జరిగిందన్నారు ఇదే కాకుండా వచ్చే బడ్జెట్లో ఇచ్చిన మాట ప్రకారం పతి వితంతు వికలాంగులు వృద్ధులు చేనేత గీత కార్మికులు ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచడంతోపాటు నూతన పెన్షన్లు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు

**అనుమతులు లేని ఇసుకను డంప్ చేయండి**

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా మంజూరైన ప్రతి ఇందిరమ్మ లబ్ధిదారునికి ఎలాంటి భారం పడకుండా ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు దీనిలో కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల పేరిట డంపు చేయడం జరుగుతుందని ఇది తన దృష్టికి వచ్చిందని మండలంలో ఎవరైనా ఇసుకను డంపు చేసినట్లయితే అట్టి డంపును సీజ్ చేసి ఇందిరమ్మ అధికారులకు ఉచితంగా అంది ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక ఏ ఈ పాండు నాయక్ వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు అల్వాల శ్రీనివాస్ రజనీకాంత్ చిర్ర సతీష్ రవీందర్ రెడ్డి రమేష్ రఘు ఏకే ఖాన్ జైపాల్ రెడ్డి మల్లయ్య వెంకన్న చంద్రారెడ్డి ఐలయ్య చుక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 27న జరగనున్న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. పరీక్ష నిర్వహణపైన శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న స్థానిక ఏబీవీ కాలేజ్‌లో జరిగే లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే ఈపరీక్షకు మొత్తం 173మంది హాజరవ్వనున్నారని, ఇన్విజిలెటర్‌లు 8మంది ఉంటారన్నారు. ఈ పరీక్షకు ఏడీ,ల్యాండ్, సర్వే కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్‌గా డీఎస్‌డీఓ, చీఫ్ అబ్జర్వర్‌గా బీసీ వెల్ఫేర్ అధికారి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో పోలీస్, రెవిన్యూ, విద్యుత్, వైద్యశాఖ కి చెందిన అధికారులు పాల్గొన్నారు.



# మత్తుపదర్థాల రవాణా హేయమైన చర్య

## మత్తుపదర్థాల క్రయ విక్రయాలు చట్ట విరుద్ధం

## నార్కోటిక్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సైదులు



వరంగల్ క్రైం జులై 25 ప్రభాతవార్త

గంజాయి డ్రగ్స్ ప్రభుత్వం నిషేధిత మత్తుపధార్థాలు క్రయ విక్రయాలు జరిపితే చట్టరీత్య కఠినమైన చర్యలు ఉంటాయని నార్కోటెక్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సైదులు హెచ్చరించారు. శుక్రవారం అక్రమ గంజాయి రవాణా చేస్తున్న యువకులను నార్కోటెక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలు నార్కోటెక్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సైదులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వరంగల్ నర్సంపేట రోడ్డులో విశ్వసనీయ సమాచారంతో తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుంచి సుమారు 25,54,050 విలువ గల 51,081కిలోల గంజాయిని, గంజాయి రవాణాకు వాడిన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం పల్సర్, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అదువులోకి తీసుకున్న యువకులను విచారించగా అందులో ఒకరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దొంకరాయి ప్రాంత వాసి మైనర్ బాలుడు(17), మరొకరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మైలపల్లి మోహిత్ (19)లుగా గుర్తించారు. అనంతరం డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మట్లాడుతూ నిందితులు సువరికోసం గంజాయి రవాణా చేస్తున్నారని సుపారిచ్చిన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధిత మత్తు పదర్థాలు క్రయ విక్రాయల సమాచారం అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## మత్తు పదార్థాల నివారణకు కఠిన చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో, 25 జూలై, ప్రభాతవార్త



మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షి ంచారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువత లో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, డిఇఒ జ్ఞానేశ్వర్, డి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు , పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మామునూర్ విమానాశ్రయానికి 205 కోట్లు విడుదల

వరంగల్ బ్యూరో,25 జూలై, ప్రభాత వార్త

వరంగల్ మామునూర్ విమానాశ్రయం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ 205 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం జి ఓ జారీ చేసింది. అందులో ఎయిర్పోర్ట్ లో భూమి కోల్పోయిన నక్కలపల్లి గ్రామానికి సంబంధించిక్లియర్ టైటిల్ గల 15 మంది రైతుల ఖాతాల్లో వేయుటకు 13 కోట్ల 74 లక్షల రూపాయలు బిల్లు క్లైమ్ చేయడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## కేయూలో ఎన్‌సీసీ క్యాంపు ప్రారంభం..

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వరంగల్ గ్రూప్ నిర్వహిస్తున్న 10రోజుల కాంబైంట్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు జరుగుతోంది. క్యాంప్ కమాండెంట్ కల్నల్ఎస్.ఎస్. రామదురై ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యం–2026 జనవరి 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ పరేడ్‌లోపాల్గొనే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్సీసీ క్యాడెట్స్ ను ఎంపిక చేయడం, గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వరంగల్ గ్రూప్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్యాడెట్స్ ఎంపిక చేయబడతారని కల్నల్ రామదురై తెలిపారు. ఈ శిక్షణక్యాంపులో డ్రిల్, ఫ్లాగ్ ఏరియా, కల్చరల్ ప్రదర్శనలు, బెస్ట్ క్యాడెట్ ఎంపిక వంటి విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మొత్తం 750మంది క్యాడెట్స్ ఈ క్యాంపులో పాల్గొంటున్నారు. వీరిలో వరంగల్ గ్రూప్ నుంచి మాత్రమే 600 మంది ఉన్నారు. ఈ క్యాంపులో 11వ ఖమ్మం బెటాలియన్, 8వ గర్ల్స్ బెటాలియన్, 4వ ఎయిర్‌ఫోర్స్ బెటాలియన్, వన్ టెక్నికల్ సీటీఆర్ బెటాలియన్ పాల్గొంటున్నాయి. ఎయిర్‌ఫోర్స్ క్యాంపు నుండి 150మంది క్యాడెట్స్ కూడా ఇందులో భాగమవుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లక్ష్యం. దేశసేవ కోసం యువత ముందుకు రావాలని, భారత ఆర్మీ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన బలగాలలో ఒకటిగా ఎదుగుతోంది" అని కల్నల్ రామదురైఅన్నారు. ఆపరేషన్ సింధూర్ యొక్క ప్రాధాన్యతను తెలిపే షార్ట్ ఫిల్మ్‌ను సెనేట్ హాల్‌లో ప్రదర్శించారు. ఇందులో భారత ఆర్మీ శక్తిని వివరించే వీడియోను మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్, కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, సీనియర్ జెసిఒ సౌరస్య, ట్రైనింగ్ విభాగం ఇన్చార్జి కదం, లెఫ్టినెంట్ గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, జిసిఐలు, ఆఫీస్ సూపరింటెండెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## బీఆర్ఎస్‌వి విద్యార్థి సదస్సును విజయవంతం చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో జరిగే బీఆర్ఎస్‌వి విద్యార్థి సదస్సు ను విజయవంతం చేయాలని కేయు బీఆర్ఎస్‌వి ఇంచార్జి. డా.జట్టి. రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సదస్సు కరపత్రాలను కేయూ మొదటిగేటు వద్ద బీఆర్ఎస్‌వీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి సదస్సు ను విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర, యూనివర్సిటీ ఇంఛార్జ్ జెట్టి రాజేందర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలోపాల్గొని విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. గడిచిన రెండేళ్ళ కాంగ్రెస్‌పాలనలో విద్యారంగం కుంటుపడిందని, విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. విద్యార్థి సదస్సులో విద్యారంగ సమస్యలను చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు పాముకుల కొమురయ్య, కలకోట్ల సుమన్, కో ఆర్డినేటర్లు ఆరూరి రంజిత్, లంక రాజగోపాల్, యూనివర్సిటీ నాయకులు కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పస్తం అనిల్, సునీల్, విజయ్, రమేష్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలు

పర్వతగిరి, జూలై 25, ప్రభాతవార్త

మండల కేంద్రం, కొంకపాక, ఏనుగల్‌కాంప్లెక్స్‌లలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలు నేటితో ముగిసినట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. మూడు కాంప్లెక్స్‌లలో రెండు రోజుల పాటు నిర్వహించబడిన కాంప్లెక్స్ సమావేశాల్లో సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సగం మంది ఉపాధ్యాయులు ఒక రోజు మిగిలిన వారు మరొక రోజు పాల్గొన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో అనుసరిస్తున్న బోధన అనుభవాలు, బోధన పద్ధతులను ఇతర ఉపాధ్యాయులతో పంచుకొనుటకు కాంప్లెక్స్ సమావేశాలు తోడ్పడుతాయని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన కాంప్లెక్స్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు సలహాలు సూచనలు అందించారు. పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధన పద్ధతుల్లో మార్పు చేర్పులు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, ఏనుగల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నర్సింహారావు, అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకపఠనం అలవాటుచేయించాలి

*రఘునాథపల్లి, జూలై 25 (ప్రభాతవార్త) :*
విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయించాలని జీసిడిఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాసు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలలోని 50ఉపాధ్యాయులతో మొదటి కాంప్లెక్స్ సమావేశంను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్. ఉపేంద్ర అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ మొదట అందరిని అభినందించారు. నాసుసర్వేలో మన జిల్లా జాతీయస్థాయిలో 50వ స్థానంలో నిలవడంలో కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించాడు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏమోఓ శ్రీనివాస్



మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఒకటి రెండు తరగతుల పిల్లలను చదవడంలో ఎక్కువ ప్రాక్టీస్ చేయించాలని 2నుండి 5 తరగతిలో విద్యార్థులకు చదవడానికి టెక్స్ట్ బుక్స్‌తో పాటు లైబ్రరీబుక్స్ ను ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ కాంప్లెక్స్ సమావేశంలో తెలియని విషయాలపై పుస్తకంలోని ప్రతీవిషయంపై అవగాహన కాంప్లెక్స్ మీటింగ్లో ఏర్పరచుకొని పాఠశాల స్థాయిలో పిల్లలకు బోధించాలని తరగతిగదిలో పిల్లలను సులభతరంగా నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే ముందు పుస్తకములోని పాఠ్యాంశాన్ని బాగాచదివి పిల్లల స్థాయికి అర్థమయ్యేరీతిలో తయారై బోధన చేయాలని, నిరంతర విద్యార్థిగా ఉపాధ్యాయులు ఉండాలని ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల సమయాన్ని వినియోగించాలని, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సిహెచ్.ఉపేంద్రం, ఆనందకుమార్ సిఆర్పి కనకయ్య ఎంఆర్పి బృందం, ఆర్పీలు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ



*తరిగొప్పుల, జూలై 25 (ప్రభాతవార్త) :*
మొక్కలను నాటి వాటి పెంపకం తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని స్థానిక ఎంపిడిఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి అన్నారు. తరిగొప్పుల మండలపరిధిలోని కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి వనమహోత్సవంలో భాగంగా దాదాపు వంద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ చెట్లు అధికంగా ఉంటే కాలుష్యం తగ్గి అందరూ ఆరోగ్యంగా ఉంటారని, కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతీఒక్కరూ తమవంతుగా ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి సునీత, ప్రభుత్వ వైద్యుడు ఉదయ్ కిరణ్, ఉపాధ్యాయినులు ఉపేంద్ర, కవిత, సరస్వతి, ఉషారాణి, సంధ్య రాణి, స్వరూప, ఏఎన్ఎం మంగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



*బచ్చన్నపేట, జూలై 25 (ప్రభాతవార్త) :*
కొన్నె గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోపురవు సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరోగ్య ప్రదాత డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం అబ్బర్వర్ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీ ఏ అభ్యర్థిని సూచించిన భారీమెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కార్యకర్తలందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో మల్ల సిద్దిరాములు, తాటికొండ రామాంజనేయులు, కోదూరు శివకుమార్ గౌడ్, వేముల లక్ష్మణ్‌గౌడ్, తేలు శ్రీనివాస్, ఎంటే శ్రీనివాస్, యాట ప్రభాకర్, వల్ల మైపాల్‌రెడ్డి, ఇటికాల అభినయ్, అంబాల క్రాంతికుమార్, కలకుంట్ల స్వామి, ఈసం బిక్షపతి చల్ల కిషన్, ఉప్పరి రఘుపతి, కలకుంట్ల కృష్ణ, గునుగంటి అశోక్, పారుపల్లి రాములు, కర్రె మల్లేష్, చెవిటి రామయ్య, బండెల నర్సిహులు, తేలు బైరయ్య తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



*రఘునాథపల్లి, జూలై 25 (ప్రభాతవార్త) :*
ప్రస్తుత వర్షాకాల సీజన్లో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్, వత్తేషాపూర్ గ్రామాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్ సెంటర్‌వద్ద శివసాయి స్టోన్ క్రషర్(ఇబ్రహీంపూర్) సౌజన్యంతో ఉచిత మెగా వైద్యపరీక్షలు, పరికరాల వితరణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పరికరాలను ఉచితంగా అందించారు. ఈవైద్యశిబిరంలో జాతీయ శ్రవణ. భాషణ దివ్యాంగుల సంస్థ సికింద్రాబాద్, భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సికింద్రాబాద్, సుప్రజ హాస్పిటల్ నాగోల్ సౌజన్యంతో జనరల్ చెకప్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని అవసరమైన వారికి చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, మెడ పట్టీలు, నడుము బెల్టులు, మోకాళ్ల బెల్టులు, చేతికర్రలు ఉచితంగా అందించారు. ఈసందర్భంగా వైద్యశిబిరం నిర్వహించిన శివసాయి స్టోన్ క్రషర్ యజమాని జెట్ట మహేశ్వర్‌లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### - సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

*రఘునాథపల్లి, జూలై 25 (ప్రభాతవార్త) :*



రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రాకూడదని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ సూచించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యుత్ స్తంభానికి, విద్యుత్తు పరిసరాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సాయం కొరకు డయల్ 100ద్వారా పోలీసులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్‌పార్టీ..



*బచ్చన్నపేట, జూలై 25 (ప్రభాతవార్త) :*
ఎన్నోఏళ్లుగా పెద్దప్రజలు కంటున్న సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో కొల్లూరి కవిత రమేష్‌కు వచ్చిన ఇందిరమ్మ ఇల్లుకు కాంగ్రెస నాయకులతో కలిసి భూమిపూజ చేసి ముగ్గు పోశారు. అనంతర లబ్ధిదారులు రమేష్ కవితలు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, సహకరించిన మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవదూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్, వేణు వందన, వడ్డేపల్లి వెంకటరెడ్డి, సిద్దేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, ఎస్సీ,ఎస్టీ సెల్‌మండల అధ్యక్షులు నల్ల మహేందర్, కురాకుల రవి, నాయకులు జార్జి, మేకలరమేష్, యువ నాయకులు అఖిల్ మాల, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సోషల్ ఆడిట్‌కు సహకరించాలి

*మేళ్లచెరువు జూలై 25 (ప్రభాతవార్త)*
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నేటి నుంచి 16వ విడత సామాజిక తనిఖీ బృందం 2024..25 సంవత్సరంలో జరిగిన రూ.4 కోట్ల 40 లక్షల ఉపాధి హామీ పనుల గురించి ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో తనిఖీ బృందంవారు వివరంగా తనిఖీలు చేస్తారని, గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. వనమహోత్సవం, స్థానిక సంస్థల ఎన్నికలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చి ంచారు. సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో ఆగస్ట్ 4వ తేదీన మండల పరిషత్ ప్రాంగణంలో మండలస్థాయి సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ స మావేశంలో ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,పంచాయితీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి,ఏపిఓ కన్నెకంటి శైలజ,ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, ఎస్ఆర్‌పి సురేంద్రబాబు,మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపువవన్‌కుమార్,షేక్ మోసిన్,గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, శ్యాం కుమార్,దీప్తి,రాజశేఖర్‌రెడ్డి, రాంబాబు, కృష్ణవేణి, అశ్విని,కృష్ణ,సైదావతి,వెంకటరెడ్డి,అరుణ,బోయనాయక్,వీరయ్యతోపాటు తనిఖీ బృందం,ఎస్ఆర్‌పిలు,బిఆ ర్‌పిలు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

### -జిల్లాపంచాయతీ అధికారి నాగపురి స్వరూపరాణి



*నర్మెట, జూలై 25 (ప్రభాతవార్త) :*
వర్షాలు కురుస్తున్నందున పంచాయితీలు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య సిబ్బంది విషజ్వరాలు ప్రబలకుండా క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపరాణి అన్నారు. గ్రామపంచాయతీని శుక్రవారం తనిఖీ చేసిన ఆమె రికార్డులను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చూడడంతోపాటు మురుగునీరు నిలువలు లేకుండా చర్యలు చేపట్టాలని అవసరమైనచో మందుల నిల్వలు సరిపడేలా ఉంచుకోవాలని ఎంపీడీవో అరవింద్ చౌదరి డాక్టర్ ఉదయ్‌కిరణ్‌కు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కందకట్ల శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్రవెంకట్రెడ్డి, ఏఎన్ఎంలు సుల్తానా కారుణ, ఆశలు, శ్వేతా, మంగ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు కుల గణన జాబితాను ప్రకటించాలి

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త

లంబాడీల కుల గణన జాబితను ప్రకటించాలని లంబాడ పోరాట హక్కుల సమితి నాయకులు వాసునాయక్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలో లంబాడీ హక్కుల పోరాట సమితి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసునాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల కులగణన జాబితాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి బహిర్గతం చేయాలని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన రిజర్వ్డ్ స్థానాలు ఏర్పడతాయో స్పష్టంగా తెలుస్తుందని అదేవిధంగా రాభోయే రోజుల్లో లంబాడీలు రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఏర్పడుతుందని, లంబాడీల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం, కేంద్రంలో గోర్ భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో



చేర్పాలని తద్వారా బాషకు లిపి ఏర్పడుతుందని ఎందుకంటే భారతదేశంలో మరి ఇతర దేశాలలో గోర్భోలి ఒక్కటే భాష మాట్లాడే లంబాడీలు దాదాపు 12 పైగా బంజారాలు ఉన్నారంటూ అటు కేంద్రంలో రాష్ట్రంలో సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న జాతీయ పండగుగా ప్రకటించాలన్నారు. గతంలో ఏర్పాటు చేసినటువంటి గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా ప్రకటించాలని, తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ఏజెన్సీ లో నివసిస్తున్నటువంటి గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, మైదాన ప్రాంతంలో ఒక్కొక్క జిల్లాకు ఐటిడీఏలను ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై జులై 31న లంబాడీ హక్కుల పోరాట సమితి చేపట్టబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షుడు డివిజన్ బాధ్యులు ప్రశాంత్నాయక్, స్వామినాయక్, శోభన్, గవాస్కర్, సురేష్నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీపరివార్ స్వచ్ఛంద సాధన సేవ సమితి ఆధ్వర్యంలో కరసేవ

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీపరివార్ యోగ సాధకులు స్వచ్ఛంద సాధన సేవ సమితి, నర్సంపేట శాఖ, ఐసీఐ ఇంపాక్ట్ చత్రపతి క్లబ్ నర్సంపేట ఆధ్వర్యంలో బొందబడి నర్సంపేటలో కరసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధన సేవా సమితి అధ్యక్షులు కన్నెబోయిన యాకాంబ్రం, బొప్పరాతి వేణు, సదానందం, అనిల్, లక్ష్మణ్, విజయ్, రణదీర్, సురేష్, రవి, విశ్వబంధు, నరేష్, బాపూజాలు, సదానందం, వంశీకృష్ణ, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## 23.10 అడుగులకు చేరిన పాఖాల నీటిమట్టం

ఖానాపురం, జులై 25, ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోనే ధాన్యగారంగా, ప్రపంచస్థాయిలో పేరుగాంచిన పాఖాల సరస్సు నీటి మట్టం శుక్రవారం సాయంత్రం వరకు 23.10 అడుగులకు చేరుకుంది. ఐబి ఏఈ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం సరస్సుల మత్తడి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు గాను కొత్త యాప్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈయాప్ల వలన సరస్సు నీటి మట్టం గంట గంటకు తెలుసుకోవచ్చని వర్షాపాతం కూడా ఏమండలంలో ఎంత నమోదు అవుతుంది కూడా తెలుసుకునే విధంగా ఉందన్నారు. శుక్రవారం కొత్తగూడెం మండలంలో 17ఎంఎం వర్షాపాతం నమోదు కాగా ఖానాపురం మండలంలో 16ఎంఎం వర్షాపాతం నమోదైందని తెలిపారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వల్ల మండలంలోని మంగళవారి పేట గ్రామంలో అత్యధికంగా 90ఎంఎం వర్షాపాతం నమోదైందని తెలిపారు. వర్షాకాలం మొదలైనప్పటి నుండి వానలు సరిగ్గా లేక కాలం అవుతుందో లేదో అని రైతులు భయాందోళనకు లోను కాగా తుఫాను ప్రభావితంతో పాఖాల సరస్సు నీటి మట్టం రోజు రోజు పెరుగుతుండటంతో ఈ సంవత్సరం కూడా పాఖాల సరస్సు మత్తడి పడటం ఖాయమని ఆయ కట్టు రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, జులై 25, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి పిఎసిఎస్ చైర్మన్ ఆవుల చంద్రయ్య తల్లి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ నానమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి పెన్షన్ పెంచాలి

నెక్కొండ, జులై 25, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామి వికలాంగులకు 4వేల నుండి 6వేల వద్దులకు వింతు ఒంటరి మహిళలకు 2వేల నుండి 4వేల పెన్షన్ పెంచుతానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అమలు చేయాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం నెక్కొండలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు వికలాంగులతో కలిసి ధర్నా చేసి డిప్యూటి తహసీల్దార్కు మెమోరీనాన్ని అందించారు. జీవో 3 ప్రకారం వికలాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అప్పం రమేష్, గుండెబోయిన రాజేందర్, గుద్దేటి ప్రభాకర్, బోలరవి, బాల రవి, పొన్నాల విజయ, కొత్వాల రమాదేవి, పడాల శ్రీలత, గుద్దేటి ప్రభాకర్ అనంతుల వీరేష్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు

దుగ్గొండి, జులై 25, ప్రభాతవార్త



రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని హైదరాబాద్ కమీషనర్ జేడీఏ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రం పిఎసిఎస్ ఆగ్రోస్ ప్రైవేటు ఎరువుల షాపులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను అడిగి తెలుసుకున్నారు. యూరియా స్టాక్ ఎంత ఉంది, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. పంట విస్తీర్ణంను బట్టి యూరియా సరఫరా చేయాలన్నారు. నెలవారి ప్రణాళిక ప్రకారం ఎరువులు సరఫరా చేయబడుతుందన్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. యూరియాను నిల్వ చేసుకోవడం వల్ల నత్రజని శాతం ఆవిరై పోతుంది. కావున నిల్వచేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడీఏ దామోదర్రెడ్డి, ఏవో మాధవి, ఏఈవోలు హనుమంత్, విజయ్, వైజయంతి, రాజేష్, సీఈవో బిక్షపతి, రైతులు మోహన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివరి అవకాశం

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త



తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్(డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) చివరి అవకాశంగా మరో షెడ్యూల్డ్ను ప్రకటించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో అడ్మిషన్ తీసుకోని విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నారని ఈ రోజు నుండి ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, వచ్చే నెల 3వ తేదిన సీట్ల భర్తీ ఉంటుందని 6వ తేదిన కళాశాలలో రిపోర్టు చేయాలని తెలుపుతూ దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో డీఓఎస్టీ కోఆర్డినేటర్ డా.పూర్ణచందర్ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## బిజెపి కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త

బిజెపి కార్యకర్తలు, నాయకులు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్స్ జడ్పివైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గం మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నిక కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంభం కోమాల్రెడ్డి, జూలూరు వెంకటేశ్వర్లు, వెల్దండి మార్కండేయ గాదగోని అనిల్, మండల ప్రధాన కార్యదర్శి బట్టు మదన్, తల్లపెల్లి రాము, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సివిల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



చిట్యాల, జూలై 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను పరామర్శించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులను కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది వివరాలను ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ల్యాబ్ కు వెళ్లి రోగుల వివరాలు, ప్రస్తుత సీజనల్ వ్యాధుల ను



రిజిస్టర్ పరిశీలించి, టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగి వివరాలు తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం వైద్యుల హాజరు పట్టిక, ఓపి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని , ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వాటి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ పై అవగాహన కల్పించాలని అన్నారు. జ్వర పీడితులను గుర్తించి, రెఫర్ చేయకుండా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలను అందించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే వారిపై శాఖ పోయినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంతి, జగన్నాధ రావు, వివేక్, అఖిల, క్రాంతి, వైద్య సిబ్బంది



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



చిట్యాల, జూలై 25 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోడెల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు తొటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, నాయకులు పెరుమాండ్ల రవీందర్, పసుల శ్రీనివాస్, కోడెల రాజమల్లు, సదానందం, తాటిపల్లి శ్రీనివాస్, రజినీకాంత్, మృతుడి కుటుంబ సభ్యులు కోడల రవీందర్, రాంబాబు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

### స్వామివారికి రుద్రాభిషేకం

### పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

గణపురం జూలై 25 ప్రభాతవార్త



శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరె సారే, ఒడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త



భూపాల్ పల్లి రూరల్ మండల స్థానిక ఎన్నికల కార్యశాల సమావేశం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు పులిగుజా రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో ఈసారి బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. 11సంవత్సరాల బిజెపి పాలనలో నరేంద్ర మోడీ చేసిన సాహస పాలన సుపరిపాలన దేశాభివృద్ధి ప్రపంచ దేశాలతో పోటిపడి ఇప్పుడు అగ్రస్థానానికి చేరువలో ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ, కోవిడ్ సమయంలో దేశాన్ని కాపాడుకోవడమే కాకుండా మహిళా శక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం, విదేశాల్లో భారతదేశం యొక్క పేరును మాన్యోగించడం ఒక్క ప్రధాని మోడీ కి సాధ్యమని చెప్పారు, ప్రతి బూతు లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అభివృద్ధి అద్భుతమైన పాలనను ప్రజలకు తెలియజేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బూత్ మండల స్థాయి జిల్లా స్థాయి అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి బిజెపి జెండాను ఎగరవెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పదాధికారులు శివరాత్రి వేణు, ఇప్పలతల విష్ణు, రొంటాల విప్లవ్ కుమార్ రెడ్డి, తుమ్మేటి దామోదర్ రెడ్డి, చెంజర్ల సురేష్ , రేగల్ల వంశీకృష్ణ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కోర్టు లీడర్ గా సుధాకర్ నియామకం

భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కోర్టు ప్లీడర్ గా బొట్ల సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో జన్మించి, ప్రాథమిక విద్యను రేగొండ జడ్పీఎస్సీ స్కూల్లో పూర్తిచేసుకుని, ఇంటర్మీడియట్ ను వరంగల్ సిపిఎం లో చదివి డిగ్రీని కాకతీయ డిగ్రీ కాలేజీలో పూర్తి చేసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ లో 2006లో లా డిగ్రీపొంది 2007 వ సంవత్సరంలో అడ్వకేట్ గా ఎన్రోల్ అయి అప్పటినుండి న్యాయవాదిగా పరకాల కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ భూపాలపల్లి జిల్లగా ఏర్పడిన తర్వాత జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది అనేక మైనటువంటి కేసులలో గెలుపొందాడు. దళిత వర్గానికి చెందిన బొట్ల సుధాకర్ నియామకాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిపిగా నియామకమైన సుధాకర్ మాట్లాడుతూ నా నియామకం కు సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు సత్యనారాయణ రావు, సీనియర్ న్యాయవాది పిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్,అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ బల్ల మహేందర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ సెక్రెటరీ,బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియపరిచారు. నాపై నమ్మకంతో ఇంత గొప్ప పోస్టుని నాకు కట్టబెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేస్తానని వెల్లడించారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణగౌడ్

టేకుమట్ల జూలై 25 ప్రభాతవార్త:



మండలంలోని బూర్నపల్లిగ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురస్కార్ జాతీయ అవార్డ 2025 కు ఎంపికైనట్లు, ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్ తెలిపారు. రామకృష్ణగౌడ్ అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిధ సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని రాష్ట్ర సాధనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖ తరుపు కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో పాటు వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడం గుర్తించి ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 30 న హైదరాబాద్లో జరిగే జాతీయ సమావేశంలో రామకృష్ణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

## భూపాలపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి జిఎం ఆఫీస్ యందు ఆక్టోపస్ దళాలు మరియు భూపాలపల్లి పోలీస్ వారు సంయుక్తంగా సింగరేణి జిఎం ఆఫీస్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా తీవ్రవాదులు లేదా ఉగ్రవాదులు దాడి చేస్తే, వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టుటకు మరియు ప్రజలను అప్రమత్తం చేయుటకు ఈ మాక్ డ్రిల్లులు ఉపయోగపడతాయని, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైన తెలంగాణ పోలీస్ సమర్థవంతంగా తిప్పికొట్టుటకు సిద్ధంగా ఉన్నదని, ఎవరైనా అనుమానితుల వ్యక్తులు కనిపిస్తే, వారి సమాచారాన్ని వెంటనే 100 కి డయల్ చేసి తెలుపాలని ప్రజలకు సూచించారు. ఆక్టోపస్ దళాల అధికారులు డి.ఎస్.పి వీర రాజు, ఇన్స్పెక్టర్ నరసింహ రావు, ఆక్టోపస్ సిబ్బంది భూపాలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్‌కు వినతి**

*మహబూబాబాద్ టౌన్,జూలై25,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరిచాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, ప్రధాన కార్యదర్శి దారా స్నేహబిందులు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోన్‌లో సిగ్నల్స్ సరిగా రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఫెస్ క్యాప్చర్‌ను వెంటనే రద్దు చేయాలని, సిగ్నల్ ఉన్న ఫోన్‌లు ఇవ్వాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, మెనూ చార్జీలు పెంచాలన్నారు. యూనిఫాం సారీస్ ఇవ్వాలన్నారు. ఫ్రీ స్కూల్ మెటీరియల్ అందజేయాలని, ఖాళీగా ఉన్న టీచర్స్, ఆయాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. బిఎల్‌వో డ్యూటీస్ రద్దుచేయాలని, వాటికి సంబందించిన బకాయిలు చెల్లించాలని, అంగన్వాడి సెంటర్ కిరాయిలు ఏ నెలకు ఆ నెల చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జ్యోతి, లీలాబాయి, అనురాధ, లలిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**

*గార్ల,జూలై25,ప్రభాతవార్త:*



యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలు, ఆన్‌లైన్ నమోదు, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. స్టాకు అందుబాటులో ఉన్నా పంపిణీ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత సీజన్‌లో యూరియా జిల్లాలో అందుబాటులోఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఫర్టిలైజర్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫర్టిలైజర్స్‌కి ప్రతి బస్తాకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఐద్వా గార్ల మండల కమిటీ ఎన్నిక

*గార్ల,జూలై25,ప్రభాతవార్త:*



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల శుక్రవారం తెలిపారు. ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చింత మౌనిక, మల్లెల నాగమణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో ఇటీవల జరిగిన 8వ మహాసభలో వీరితో పాటు కోశాధికారిగా తాళ్లపల్లి రమ, మరో 25మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై హత్యాచారాలు పెరిగిపోతున్నాయని, మహిళల హక్కుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న జిల్లాకేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో జరిగే జిల్లా మహాసభలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, జిల్లా నాయకులు సత్యవతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

**-పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై25,ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా విద్యార్థులకు అందాల్సిన పెండింగ్ ఫీజు బకాయిల విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తున్నారని మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన 8వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, జీవన్, శేషు, హోంజి, ఉదయ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేయర్,గ్రామపాలన అధికారుల పరీక్షలకు ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పాలన అధికారుల పరీక్షలు ఈ నెల 27న జరుగనున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.అనిల్‌కుమార్‌లతో కలసి మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షల కోసం అనంతారం రోడ్డులోని తెలంగాణ మోడల్‌స్కూల్‌లో పరీక్షకేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 181మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని, ఉదయం 10గంటల నుండి 1గంట వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. అదేవిధంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని 56మంది పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో కావాల్సిన అన్ని మౌలిక వసతులుకు ఏర్పాట్లు చేసుకోవాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ నర్సింహమూర్తి, డిఈవో రవీందర్‌రెడ్డి, ఎడిహెచ్ మరియన్న, సురేష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే మురళినాయక్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని మెడికల్ కళాశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ శుక్రవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్‌ను వారం రోజుల్లో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామి ఇచ్చారు. హాస్టళ్లలో విద్యుత్ సరఫరా, మంచినీటి కనెక్షన్స్ పూర్తిచేసి విద్యార్థులను హాస్టల్స్‌కు షిఫ్ట్ చేస్తామని విద్యార్థులకు హామి ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.



## టిబి ముక్త్‌భారత్ అభియాన్ మెడికల్ క్యాంపు

*మహబూబాబాద్ టౌన్,జూలై25,ప్రభాతవార్త:*



జిల్లాలోని మొగిలిచెర్ల పల్లె దవాకాన ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త్‌భారత్ అభియాన్ మెడికల్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15రోజుల కంటే ఎక్కువ దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్న వారి నుండి పరీక్షకోసం తెమడ తీసుకోవడం జరిగిందన్నారు. వారిని 102వాహనంలో జిల్లా ఆసుపత్రికి పంపించి చెస్ట్ ఎక్స్‌రే తీయించడం జరిగిందని, వారికి బీపీ, షుగర్, హెచ్ఐవి స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బలపాల వైద్యాధికారి స్రవంతి, మొగిలిచెర్ల పల్లెదవాఖాన డాక్టర్ కరుణాకర్, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పందిపంపు వాగు బ్రిడ్జిపై చెత్త తొలగింపు

*బయ్యారం,జూలై25,ప్రభాతవార్త:*



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పందిపంపుల వాగు, మసివాగులు ప్రమాద సూచికను దాటి ప్రవహిస్తున్నాయి. పందిపంపుల వాగు అల్లిగూడెం వద్ద బ్రిడ్జి క్రింద చెత్త చెదారం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడంతో వరద నీరు పొటెత్తి బ్రిడ్జిపై నుండి వెళ్తుండడంతో విషయం తెలుసుకున్న తహాశీల్దారు నాగరాజు శుక్రవారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించి జెసిబి సహాయంతో చెత్తను తొలగింపజేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ప్రమాదరకరంగా పొంగి ప్రవహిస్తున్నాయని అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావొద్దని, చేపల వేటకు వెళ్లకూడదని, విద్యుత్ స్థంభాలకు తాకవద్దని సూచించారు.

# జపి సిబ్బందికి 25వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 25*



పారిశుద్ధం మంచినీటి సరఫరా వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాల నిర్వహణతో పాటు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాలను గ్రామపంచాయతీ సిబ్బంది విజయవంతం చేస్తున్నారని వారికి 25 వేల రూపాయల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం భూర యాకలక్ష్మి ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కార్యదర్శి జెల్ల జయరాజ్ హాజరై వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికి వదిలేస్తున్నాయని అట్టడుగు పంచాయతీ సిబ్బందికి సిఐటియు యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనలు పోరాటాలు చేసి అనేక హక్కులు సీఐటీయూ సాధించి పెట్టిందని పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైనవి పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 51 సవరణ చేసి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకు వచ్చి వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత కల్పించి గ్రామపంచాయతీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా గుజ్జునూరి ప్రసాద్, కార్యదర్శి ఇస్లావత్ నవీన్,కోశాధికారి పప్పుల ఉమా,ఉపాధ్యక్షులు తమ్మడపల్లె నాగయ్య,ఆరెపల్లి రాధా,సహాయ కార్యదర్శిగా చందు,గౌరవ అధ్యక్షులుగా బూర యాకలక్ష్మీ ్మ, గౌరవ సలహాదారుగా బోల్ల రాములు,కమిటీ సభ్యులుగా గద్దం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

*నర్సింహులపేట.... జూలై 25 ప్రభాతవార్త...*



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాధిక లబ్ధిదారులకు సూచించారు శుక్రవారం మండలంలోని వంతడపుల గ్రామంలో ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి అయిన దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పనులను పరిశీలించి పూర్తి అయిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కమిటీ సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సార్ .. మా పిల్లలను పాఠశాలకు తీసుకురావాలంటే భయంగా ఉంది

### మా ఊరిలో గంజాయి సేవిస్తున్నారు.. అరికట్టండి

### ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ ను కోరిన మహిళ

*నర్సింహులపేట, జూలై 25 ప్రభాతవార్త:*



ఎమ్మెల్యే సార్.. మా ఊరి పిల్లలు గంజాయి సేవిస్తున్నారు.. కొంచెం అరికట్టండి సార్.. అంటూ ఓ మహిళ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ ను కోరిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో అన్ని అక్రమ వ్యాపారాలు నడిచాయని ప్రస్తుతం మా ప్రభుత్వంలో పిడిఎస్,నల్లబెల్లం,అక్రమ ఇసుక రవాణా,గంజాయిని అరికడుతున్నామని ప్రస్తావించుచుండగా.. మండల కేంద్రానికి చెందిన నేరేల్ల అనూష అనే మహిళ మధ్యలో లేచి సార్.. మా పిల్లలు ఇద్దరూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని తమ పిల్లల్ని పాఠశాలకు తీసుకు రావాలంటే భయంగా ఉందని.. అడ్డదారుల్లో పాఠశాల మైదానాల్లోకి గంజాయి ముఠాలు వచ్చి తిరుగుతూ సేవిస్తున్నారని.. అలాగే వర్షాకాలం వల్ల పాఠశాల ఆవరణ బురద మయంగా ఉందని మట్టి పోయించండని ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ ను కోరింది.దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అక్కడ ఉన్న ఎస్సై సురేష్ ను గంజాయి సేవిస్తున్న ముఠాను మరియు వారి తల్లిదండ్రులను తోమండని ఆదేశించారు.మండలంలో అక్రమ వ్యాపారాలకు తావులేదని అన్నారు.సమావేశంలో గంజాయిని అరికట్టాలని ప్రస్తావించినందుకు ఆ మహిళను మండల ప్రజలు అభినందించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన కేయూ పీజీ రెండవ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. రెండవ సెమిస్టర్ పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు. శుక్రవారం విశ్వవిద్యాలయ క్యాంపస్ కాలేజీలోని కామర్స్, ఇంగ్లీష్, స్టాటిస్టిక్స్, పిజిక్స్ విభాగాలను క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు. ఆచార్య పి.అమరావేణి, డాక్టర్ ఆర్.మేఘనరావు, డాక్టర్ జి. శ్రీనివాస్, ఆచార్య వెంకట్రామరెడ్డి, డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, జూలై 25, ప్రభాతవార్త*



మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పల్లెదావఖాన వైద్యాధికారి భరత్‌కుమార్ 42మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 9మందికి రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో వేడి ఆహారం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. వేడి చేసి చల్లార్చి వడపోసిన నీరు త్రాగాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, ఏఎన్ఎం కోమల, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు, శ్రీదేవి, సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హ్యూమన్ రిసోర్స్మెంట్ బిఓఎస్‌గా డాక్టర్ శ్రీనివాస్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ పాఠ్య ప్రణాలిక అద్యక్షులుగా ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. డాక్టర్ శ్రీనివాస్ ప్రస్తుత పాఠ్యప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ శ్రీనివాస్‌కు 22సంవత్సరాల బోధనా అనుభవం ఉంది. 10అంతర్జాతీయ సదస్సులు, 30జాతీయ సదస్సులలో పత్రాలను సమర్పించారు. 50పరిశోధన పత్రాలు వివిధ జోర్నల్స్ లో ప్రచురితం, 5 పుస్తకాలూ రాసారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్లు. శ్రీనివాస్‌ను అభినందించారు.



## పిఆర్టియు టి ఎస్ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతి

*నరసింహుల పేట.... జూలై 25 ప్రభాతవార్త....*



గత సంవత్సరం నవంబర్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం ఇప్పించాలని శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ మండల పిఆర్టియుపిఎస్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్టియుపిఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్ ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ సంఘ బాధ్యులు హనుమాన్ల వెంకటరెడ్డి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

*దుగ్గొండి, జులై 25, ప్రభాతవార్త*



మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు రావులకొలను రాజబాబు కూచన రమేష్, చొప్పరి పెద్దబాబు, నానబోయిన రాములు మృతిచెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి యాబై కేజీల చొప్పున బియ్యం శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ, నాయకులు గోగుల ప్రకాష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, ఎస్టీ సెల్ అద్యక్షులు అజ్మీర జయరామ్‌నాయక్, అజ్మీర తిరుపతి, బూసాని యాకాంబ్రం, బండారి ప్రకాష్, నరేష్, ప్రదీప్‌లు తిదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

*కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాతవా*

మండలంలోని గుంజేడు గ్రామ పంచాయతీలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డివిజనల్ ఇంజనీర్ విజయ్ రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు.గుంజేడు గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ సురేష్ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కొత్తగూడ సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ ఏఈ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*గంగారం జులై 25ప్రభాతవార్త*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని గంగారం మండలం మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ తో జాగ్రత ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అని ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన గంగారం మండలం లో వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వాగులు, వంకల వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని పశువులను కాయడానికి వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడాలని సరోజన అన్నారు మండల పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు

## ఆర్ ఓ ఫ్ ఆర్ కల్గి ఉన్న ముస్మి రైతులను సాగు చేసుకోనివ్వాలి

*కొత్తగూడ ఆగస్టు 25ప్రభాతవార్త*

మండలంలోని ముస్మి గ్రామానికి చెందిన 12 మంది ఆదివాసీ గిర్జన రైతులకు ఉండబడిన భూములకు ప్రభుత్వం కల్పించిన ఆర్ ఓ ఫ్ ఆర్ టైటిల్స్ కల్పించగా పారెస్ట్ అధికారులు,ఆ టైటిల్స్ చెల్లవంటూ, బుకాయిస్తూ సాక్షాత్తు ఐటీడీఏ పి ఓ,డిఎఫ్ఓ కలెక్టర్ ల సంతకాలు అట్టి టైటిల్స్ తో ఉన్నా కానీ భూమి మాది మేము ఇవ్వలేము అంటూ అక్రమ కేసులు పెట్టి జెయిల్ పాలు చేశారని తక్షనమే ఆ యొక్క తప్పుడు కేసులను రద్దు చేసి ఆయా హక్కు పత్రాలు కల్గి ఉన్న ఆదివాసీ గిర్జన రైతులకు న్యాయం చేయాలనీ,ఈ భూముల విషయమై పేసా గ్రామ సభ ను కూడా నిర్వహణ చేయగా పేసా గ్రామ సభకు పారెస్ట్ అధికారులు ఎగణామం పెట్టి తప్పించుకున్నారని, గ్రామ సభకు వచ్చి ఉంటే నిజాలు తెల్సేవని ఈ విషయం లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో రైతుల పక్షం పి ఓ ఐటీడీఏ కు కొత్తగూడ లో జరిగిన దర్బార్ లో వినతి పత్రం ఇవ్వగా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి తెలిపారు. కార్యక్రమంలో ఐలబోయిన పద్మ, సుశీల, నరేష్ కాంతారావు,గట్టి రమేష్,లు పాల్గొన్నారు.

## వంద టన్నుల యూరియా సిద్ధంగా ఉంది

*గూడూరు, జూలై 25, ప్రభాతవార్త*

రైతులకు ప్రస్తుత పంటల సాగుకు అవసరమైన వారికి యూరియా సిద్ధంగా ఉందని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. సీజన్ ప్రారంభం అయినప్పటి నుండి ఎప్పటికప్పుడు యూరియా దిగుమతి చేస్తూ విక్రయించడం జరుగుతున్నదని, అదే క్రమంలో శుక్రవారం కూడా గూడూరు పిఎసిఎస్ కౌంటర్‌కు 40 టన్నులు, అప్పరాజుపల్లి కౌంటర్‌కు 20 టన్నులు, గూడూరు, గాజులగట్టు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలకు ఒక్కొక్కదానికి 20 టన్నుల చొప్పున యూరియా లోడ్స్ తెప్పించడం జరిగిందని తెలిపారు. మొత్తం వంద టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇలా రోజువారీగా యూరియా దిగుమతి జరుగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.



## గూడూరులో 10న బోనాల పండుగ

*గూడూరు, జూలై 25, ప్రభాతవార్త*



గూడూరు మండల కేంద్రంలో వచ్చే నెల 10న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించేందుకు నిర్ణయించారు. ప్రతి సంవత్సరం పవిత్ర శ్రావణమాసంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితి. ఈ క్రమంలో గూడూరులో కూడా ఈ వేడుక నిర్వహణ గురించి శుక్రవారం స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో పంచాయతి కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో గ్రామపెద్దలతో నిర్వహించిన సమావేశంలో స్థానిక పురోహితుడు నరేష్‌శాస్త్రి సూచనలను పరిగణనలోకి తీసుకొని ఆగస్టు 10న (ఆదివారం) బోనాల పండుగకు అనువైనదిగా నిర్ణయించారు. పాలకవర్గాలు ఉన్న సమయంలో ప్రతియేటా బోనాల పండుగ నిర్వహణ భాధ్యతను పూర్తి స్థాయిలో గ్రామపంచాయతి చేపట్టేది. కాని ప్రస్తుతం పంచాయతికి పాలకవర్గం లేకపోవడం, పైగా ఎలాంటి నిధులు అందుబాటులో లేకపోవడంతో పట్టణంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు దాతల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలో నాలుగు ఆవాస ప్రాంతాల్లో ముత్యాలమ్మతల్లి ఆలయాలు ఉండగా వాటిని బోనాల వేడుకలకు సిద్ధం చేసే దిశగా పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బోనాల వేడుక శుభతిథి నిర్ణయ పత్రాన్ని సమావేశానికి హాజరైన వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, పట్టణ పెద్దలు, కుల సంఘాల పెద్దలు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## నాకో బ్యాటరీ ట్రైసైకిల్ ఇప్పించండి సార్

*గూడూరు, జూలై 25, ప్రభాతవార్త*



పుట్టుకతోనే రెండు కాళ్లు లేకుండా దుర్భర జీవనం గడుపుతున్న ఆ దివ్యాంగురాలు ప్రభుత్వ పెద్దలు తనకు సాయం చేయాలంటూ అభ్యర్థిస్తున్నది. రెండు కాళ్లు లేక నడవలేని తనకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్ ఇప్పించి ఆదుకోవాలని వేడుకుంటోంది. మండ లంలోని బ్రాహ్మణపల్లి శివారు ఇప్పలతండాకు చెందిన దారావత్ పూల్య, రాజీల కూతురు దారావత్ విజయకు పుట్టుకతోనే రెండు కాళ్లు లేవు. వ్యవసాయకూలీలుగా ఉన్న ఈ కుటుంబంలో తండ్రి అర్ధాంతరంగా తనువు చాలించగా అనారోగ్యంతో రోజులు గడుపుతున్న తల్లితో పాటు విజయ జీవనం కొనసాగిస్తున్నది. ప్రస్తుతం చేయూత పథకం కింద విజయ ప్రతి నెల ప్రభుత్వ పెన్షన్ అందుకుంటున్నది. వాకర్ సాయంతో ఇంట్లో తిరగడం తప్ప ఏవైనా అవసరాల కొరకు బయటకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉన్నందున తనకు ఒక బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్ మంజూరు చేయాలని విజయ విజ్ఞప్తి చేస్తున్నది. ఇదిలా ఉండగా మండలంలో నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఇంకా కొంతమంది ఉన్నారని, వారందరి విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ట్రైసైకిళ్లు మంజూరు చేయాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గోపి

*కేసముద్రం, జూలై 25, ప్రభాతవార్త*

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కేసముద్రం పట్టణానికి చెందిన చందా గోపి నియామకమయ్యారు. వేములవాడలో నిర్వహించిన మున్నూరుకాపుల ఆత్మగౌరవ తొలి కార్యాచరణ సమావేశంలో సంఘం రాష్ట్రశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరగగా తాను రెండవ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు గోపి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం తనకు నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు.

## పొలాల్లో మృత దేహం లభ్యం

*కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాత వార్తడ*

✓ తరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉదృతంగా ప్రవహించడంతో మండల కేంద్ర సమీపంలో వాగులో చేపల వేటకు వెళ్లి నరేష్ కు ఒ క్కసారిగా పిడ్స్ రావడంతో వాగు లో గల్లంతయ్యాడు శుక్రవారం మధ్యాహ్నం మృత దేహం కొరకు తాసిల్దార్ రాజు, గూడూరు సిఐ సూర్య ప్రకాష్ , గంగారం ఎస్సై రవికుమార్ 30 మందితో గాలింపు చర్యలు చేపట్టగా పంట పొలాల్లో నరేష్ మృతదేహం నీటిలో తేలి ఉండటంతో 48 గంటల తర్వాత లభ్యం అయిందని, దేహం లభ్యం కావడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు మృతదేహాన్ని వారి బంధువులకు అప్పచెప్పారు. బంధువులు మృతదేహాన్ని చూసి కంటతడి పెడుతూ బోరున ఏడ్చారు. మంత్రి సీతక్క తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధికారులకు అభినందనలు తెలిపారు.

## ముష్మి గ్రామ సమస్యల పై పీఓ పోకు వినతి పత్రం

*కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శుక్రవారం రైతు వేదికలో గిరిజన దర్బార్ ను ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా నిర్వహించారు. ముస్మి గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పనుల గురించి వినతి పత్రం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భానోత్ దేవేందర్ అందజేశారు. ముష్మి గ్రామపంచాయతీలో కావలసిన గ్రావెలింగ్ రోడ్స్, సిసి రోడ్లు మరియు బొత్యానిగూడెం స్కూలు డైస్ కోడ్ గురించి మస్మి తండా మంచినీళ్ళ బావి కి కరెంటు సప్లై కోసం కరెంటు పోలు మంజూరు చేయడం గురించి మొదలగు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని, పీ ఒ ను కలిశామన్నారు.

## ముసలమ్మా తల్లి ఈసారి కొబ్బరికాయల టెండర్ జరిగేనా..

కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాతవా

మండలం లోని గుంజేడు గ్రామపంచాయితీలో గల ముసలమ్మ దేవాలయంలో వరుసగా ఆరుసార్లు వాయిదా పడిన కొబ్బరికాయల టెండర్లు.దేవాదాయ శాఖ నిర్ణయించిన టెండర్ ధర 8 లక్షల 15 వేలు కావడంతో ఎవరో ముందుకు రావడంలేదని స్థానికులు గుడి అధికారులు తెలుపుతున్నారు.ఈ నెల 28న మరోమారు టెండర్లకు దేవాదాయ శాఖ అధికారులు పిలిచారు.ఈ టెండర్ల కొబ్బరికాయలు ఫోటోలు పూజ సామాగ్రి అమ్ముకోబడును , వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముసలమ్మా జాతర గ్రా గుంజేడు పేరున ఇండియన్ బ్యాంకులో డీ డీ తీయాలి.ఈసారి కొబ్బరికాయ టెండర్ ఎవరికి దక్కునో వేచించుడాలి.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- సరిపడా మందుల నిల్వలు ఉంచాలి**

**- రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్రటరీలు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అధికారి జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఎంసీహెచ్‌లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగాల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు ముందుగా ఓపీ, చిన్న పిల్లల వార్డ్‌లను పరిశీలించి ఎంతమంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ ఏ సమస్య లతో ఇక్కడికి వచ్చారని డాక్టర్‌లను అలాగే ఏ సమస్య తో ఇక్కడికి వచ్చారు, ఎక్కడి నుండి వచ్చారు, ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారు, టైమ్‌కి మందులు ఇస్తున్నారా, డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా అని పేషెంట్‌లను అడిగారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్ తల్లిదండ్రులు



మాట్లాడుతూ జ్వరం రావడం తో తమ పిల్లలను ఇక్కడకు తీసుకొచ్చామని, అడ్మిట్ అయిన నాటి నుండి నేటి వరకు మంచి వైద్యం అందడంతో తమ పిల్లలు బాగా కవర్ అయ్యారని, టైంకి మందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్‌కి వివరిస్తూ సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఎంసీహెచ్‌కి సంబంధించిన వివిధ విభాగాల వైద్యులతో, సిబ్బందితో ప్రత్యేక అధికారి, కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరుబాగుందని, ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటివి ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీశాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామంలో సజావుగా శానిటేషన్ జరగాలని, ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రతపైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే మా దృష్టి కి తీసుకరావాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడనీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా ప్రతీ గ్రామంలో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యతపైన అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్రస్థాయి నుండి వివిధ శాఖల అధికారులు బాగాపని చేస్తున్నారన్నారు. తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్‌ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు. మున్సిపల్, పంచాయతీ, వైద్యఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూలు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు, మురికి గుంటల్లో ఆయిల్‌బాల్స్ వేస్తూ గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. టీబి ముక్త భారత్ అభియాన్ క్రింద ప్రతి ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ చేస్తున్నారని, ఇప్పటి వరకు 40వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందని, 3469 ఎక్స్‌రేలు, తెమడ పరీక్షలు 498, సీవై-టీబీ పరీక్షలు 677మందికి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కె.మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ జీఎంసీ డా.నాగమణి, మెడికల్ సూపరింటెండెంట్ రాజలింగం, ప్రోగ్రాంఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకేంద్రానికి స్పెషల్ అట్రాక్షన్‌గా బతుకమ్మ కుంట

**- తుది దశలో కుంట అభివృద్ధి పనులు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, జూలై 25 ప్రభాతవార్త :

జనగామ పట్టణంకు స్పెషల్ అట్రాక్షన్‌గా ఉండే బతుకమ్మకుంట అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోగల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి తుదిదశ కి చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.1.50కోట్లతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, ఈ మేరకు బతుకమ్మకుంట ను పంచతంత్ర థీమ్‌తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను సివిల్ వర్క్స్ వారం లోగ పూర్తి చేసి, 15రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పను లు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న ఆట వస్తువుల పరికరాల



నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు, వాకింగ్ ఏరియా, లైటింగ్, రైలింగ్, ఫెన్సింగ్, ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తిచేయాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తిచేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కురవి మండలం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖి చేశారు. మందుల స్టోర్ గదిని, సిబ్బంది హాజరు పట్టిక, ఇన్‌పెషంట్, ఔట్ పెషంట్, ఓపీ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్‌సెంటర్ల వారిగా ప్రజల హెల్త్ వివరాలు సేకరించాలని, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఆరోగ్యకేంద్రం పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రొత్సహించాలని, మాతా శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు అందించే వైద్య ఆరోగ్యసేవలలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

# అడవి బిడ్డలకు ఈ కష్టాలు ఎన్నాళ్లో...!!

అడవి బిడ్డలకు.. పురిటినొప్పుల కష్టాలు,,

ఉధృతంగా ప్రవహిస్తున్న వట్టివాగు, అల్లిగూడెం

గ్రామస్తులంతా వాగు దాటించెను..

ట్రాక్టర్‌పై పోచాపురం తీసుకెల్లితె అంబులెన్స్ లో వరంగల్‌కు

ఉమ్మనీరు తాగిన బిడ్డకు అనారోగ్యం

అల్లిగూడెంకు రాకపోకలు బంద్,

మేడారం ప్రభాతవార్త (జూలై 25)

అడవిబిడ్డలైన మహిళలకు రోగాలొస్తె వైద్యం లేక కష్టాలు పడుతున్నారు. ములుగుజిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలానికి దూరంగా దట్టమైన అడవులు గుట్టలమద్యలో ఆదివాసి గిరిజన గూడెం అల్లిగూడెం ఉంది. ఈగ్రామంలో కృష్ణవేణి అనేమహిళకు రెండురోజులుగ పురిటినొప్పులు వస్తున్నాయి. గిరిజనప్రజలకు వ్యదులొస్తె ఈ అడవిలో వైద్యం దొరకదు ఆసుపత్రి వైద్యం కోసం 20 కిలోమీటర్ల దూరంలోని కొడిశలకు రావాలి అంటున్నారు. రెండురోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. అల్లిగూడంసమీపంలోని కిన్నెరసాని వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది



రాకపోకలు నిలిచిపోయాయి... గర్బిణిమహిళనువాగుదాటించిన గ్రామస్తులు గర్బిణితో పురిటినొప్పులతో తల్లడిల్లుతున్న ఆ మహిళను గ్రామస్తులు చేతులపై ఎత్తుకొని వాగుదాటించెను. ట్రాక్టర్ పైపోచాపురం చేరుకున్నారు, ఈవిషయం తెలవడంతొ డాక్టర్ పవన్ స్టాఫ్ నర్స్ అంబులెన్స్ సిద్ధంచేసి ఉంచారు. గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆ దేవునిపై బారంవేసి వాగును దాటారు. ఊపిరిపీల్చుకున్నారు. కృష్ణవేణిని అంబులేన్స్ లొ ఎక్కించెను. అల్లిగూడం గ్రామస్తులు ఆరోజు పోచాపురంలోనె ఉన్నారు. మరుసటి రోజు అల్లిగూడం వెల్లారు. ఈవాగు ఉప్పొంగితె ప్రయాణం కష్టంగానె ఉంటుంది పెద్దవాగు అయినందున దాటలేమన్నారు విపత్కర పరిస్థితులు వస్తె గ్రామంలోనె చెట్లమందులు వేసి నయం చేసుకుంటామని గ్రామస్తులుతెలిపారు. సర్కారువైద్యం మాకు దూరంగా ఉంది. కొడిశలకు రావాలనుకుంటె , గుట్టలు ఎక్కి,దిగి వాగులు దాటవలసి వస్తది. ఇదంతా ప్రాణాపాయం,కష్టంతొ ఉన్నదని చెట్లమందులు వాడుతామన్నారు. ..

**వైద్యం ఆలస్యం.. బిడ్డకు అనారోగ్యం**

వైద్యం ఆలస్యం అయింది పుట్టినబిడ్డ అనాగ్యబారిన పడినట్లు వెంబటి ఉన్నగ్రామస్తులు తెలిపారు. పోచాపురం నుంచి 5 కిలోమీటర్లు దూరంలోని అడవిలో అంబులేన్స్ డ్రైవర్ కు కష్టమైనప్పటికి సేవలందించాడు. కొడిశలకు చేరుకుని అక్కడినంచి పస్రాకు 20 కిలోమీటర్లు ప్రదానరోడ్డే అయినప్పటికి చేరుకున్నారు తాత్కాలికంగా అంబాలేన్స్ ల వైద్యంచేశారు. అక్కడినుంచి ములుగులోని సామాజిక ఆసుపత్రికి తరలించి పరీక్షలుచేశారు. అప్పటుకె ఆలస్యమైందని వరంగల్ తరలించారు. మిషన్ ఆసుపత్రిలొ అడ్మీట్ చేయగా బిడ్డ ఉమ్మనీరు తాగాడని కష్టంగా ప్రసూతిచేశారు. జన్మించిన బిడ్డ అనారోగ్యానికి గురయ్యాడని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ..పోచాపురం ఆసుపత్రిని మెరు గు పరచాల పోచాపురంలోని కంటైనర్ ఆసుపత్రిలొ వైద్యం పటిష్టం చేయించుటకు చర్యలు తీసుకోవాలని బందాల, పోచాపురం, అల్లిగూడెం, బొల్లెపెల్లి నర్సాపురం గ్రామాల గిరిజనులు క,రుతున్నారు.